TITLE CODE: APTEL16281


తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 229 | ఎడిటర్ : ఎం. రమేష్ | శనివారం, జులై 20, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-




# పేదరికం లేని.. సమాజం కోసం కృషి

**పేదరికం లేని సమాజం కోసం కృషి**

**2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పన**

**చంద్రబాబుతోనీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం భేటీ**

**అమరావతి,జూలై19(పీపుల్స్ మోటివేషన్):** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు వేగంగా పావులు కదుపుతున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రయోజనాల కోసం పలుమార్లు ఢిల్లీ పెద్దలను కలిశారు. అలాగే ఏపీ ప్రజల జీవితాల్లో మార్పు కోసం తాజాగా వికసిత్ ఆంధ్రప్రదేశ్ పేరుతో విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారు. వికసిత్ భారత్ తరహాలోనే ఇది ఉండనుంది. దాంట్లో భాగస్వామ్య మయ్యేలా 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రెండ్రోజుల క్రితం ఢిల్లీ పర్యటనలో భాగంగా విజన్ డాక్యుమెంటుపై నీతి అయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ బేరీతో ముఖ్యమంత్రి 3గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనపై నీతి అయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యంతో చంద్రబాబు సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా ఏపీ విజన్ డాక్యుమెంట్‌లో పొందుపరచాల్సిన ముఖ్యమైన అంశాలను ఆయనకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం, సంస్థ ప్రతినిధులు కలిశారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రాజెక్టులపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తన గత అనుభవాలు, నిర్ణయాలు, వాటి ఫలితాలు, భవిష్యత్ ఆలోచనలను నీతి ఆయోగ్‌తో పంచుకున్నారు. దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించేందుకు ప్రత్యేకమైన ప్రణాళికలతో ఏపీ పనిచేస్తుందని సీఎం అన్నారు. పేదరికం లేని సమాజం, జనాభా సమతుల్యతపై కసరత్తు చేసి ప్రణాళికలు రూపొందిస్తాం. అన్ని రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను అనుసంధానం చేస్తాం. రాష్ట్రంలో ఏఐ యూనివర్సిటీపై ఆలోచన చేస్తున్నాం. వ్యవసాయ రంగంలో కొత్త ఆవిష్కరణలు తీసుకొస్తాం. 15శాతం గ్రోత్ రేట్ సాధించడమే ఏపీ లక్ష్యం. అనుకున్న విధంగా గ్రోత్ రేట్ సాధిస్తే తలసరి ఆదాయం పెరుగుతుంది. పేదల జీవనం మెరుగవుతుంది. సంపద సృష్టి పాలసీలతో 2047 విజన్ డాక్యుమెంట్ ఉండాలి' అని సీఎం వివరించారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..' పేదరికం లేని సమాజం, జనాభా సమతుల్యతపై కసరత్తు చేసి ప్రణాళికలు రూపొందిస్తాం. అన్ని రంగాల్లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అనుసంధానం చేస్తాం. ఏపీలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేసేందుకు ఆలోచన చేస్తున్నాం. వికసిత్ ఆంధ్రప్రదేశ్ విజన్ డాక్యుమెంట్‌లో రాష్ట్రస్థాయి నుంచి కుటుంబస్థాయి వరకు ప్రణాళికలు రూపొందిస్తాం. వ్యవసాయ రంగంలో కొత్త ఆవిష్కరణలు తీసుకువస్తాం. అనుకున్న విధంగా గ్రోత్ రేట్ సాధిస్తే తలసరి ఆదాయం కూడా పెరిగి ప్రజల ఆర్థిక స్థితిగతులు మారతాయి. వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. ముఖ్యంగా పేదరిక నిర్మూలన దిశగా విజన్ డాక్యుమెంట్ రూపకల్పన చేస్తున్నాం. సంపద సృష్టి పాలసీలతో 2047 విజన్ డాక్యుమెంట్ ఉంటుంది' అని చెప్పారు.



## సీఎం రేవంత్ రెడ్డి అమెరికా టూర్ ఖరారు

**హైదరాబాద్,జూలై19(పీపుల్స్ మోటివేషన్):**

సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన ఖరారైంది. ఆగస్టు 3న రాత్రి రేవంత్ రెడ్డి బృందం అమెరికా బయల్దేరనుంది. ఈ పర్యటనలో భాగంగా పలు కంపెనీల సీఈవోలు, పారిశ్రామికవేత్తలను సీఎం కలవనున్నారు. వారితో చర్చించి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురానున్నారు. డల్లాస్ తదితర రాష్ట్రాల్లో ఈ పర్యటన సాగనుంది. ఆగస్టు 11న రేవంత్‌రెడ్డి అమెరికా నుంచి తిరిగి రానున్నారు.

## పెద్దవాగుకు భారీ గండి

వరద ఉధృతికి కొట్టుకుపోయిన పశువులు

కొండలు, గుట్టలపై తలదాచుకున్న ప్రలు

భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి

చర్ల వద్ద తాపేరుకు వరద ఉధృతి

అధికారులను అప్రమత్తం చేసిన ప్రభుత్వం



6

## హైడ్రా పరిధి ఖరారు

**హైదరాబాద్,జూలై19(పీపుల్స్ మోటివేషన్):**

ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, విపత్తు నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన 'హైడ్రా' (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్) విధివిధానాలను తెలంగాణ ప్రభుత్వం ఖరారు చేసింది. జీహెచ్ఎంసీతోపాటు ఓఆర్ఆర్ వరకు హైడ్రాకు అధికార పరిధిని అప్పగించింది. హైడ్రా ఛైర్మన్‌గా ముఖ్యమంత్రి వ్యవహరించనున్నారు. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల మంత్రులు, సీఎస్, డీజీపీ, ప్రిన్సిపల్ సెక్రెటరీ, జీహెచ్ఎంసీ మేయర్ సభ్యులుగా ఉంటారు.

## జగన్‌కు తగిన భద్రత కల్పించాం

**వాహనాలను కూడా అందించాం**

**విమర్శలకు ప్రభుత్వ వివరణ**

**అమరావతి,జూలై19(పీపుల్స్ మోటివేషన్):**

కండిషన్‌లో లేని వాహనాలు ఇచ్చారని, భద్రత తగ్గించారని మాజీ సీఎం జగన్, ఆయన పార్టీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తప్పుబట్టింది. జగన్‌కు ప్రస్తుతం జడ్‌ప్లస్ సెక్యూరిటీకి ఇచ్చే భద్రత ఉందని పోలీసుశాఖ నిర్ధరించింది. వాహనం ఫిట్‌నెస్‌పై వైకాపా చేస్తున్న ఆరోపణలను ప్రభుత్వం తోసిపుచ్చింది. జగన్‌కు కేటాయించిన వాహనం పూర్తి ఫిట్‌నెస్‌తో ఉందని కండిషన్ చూసిన తర్వాతే వీఐపీకి కేటాయించామని అధికారులు స్పష్టం చేశారు. సౌకర్యంగా లేదని జగన్ కారు దిగి.. వాహనం ఫిట్‌గా లేదని ప్రచారం చేయడం తగదంటున్నారు. జగన్ కారు దిగిన తర్వాత అదే కాన్వాయ్‌లో ఆ వాహనం వెళ్లిందని ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. జగన్ వెంట వచ్చిన వాహనాలు నిలిపివేశారనే ప్రచారాన్ని కొట్టిపారేశారు. ర్యాలీలు, సభలకు అనుమతి లేదని, జగన్ వెళ్లే పరామర్శ కార్యక్రమానికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నామని ఓ ప్రకటనలో తెలిపారు. నిబంధనల ప్రకారం ప్రస్తుతం జగన్‌కు భదత్ర కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

## వాయుగుండంగా.. బలపడిన అల్పపీడనం

**పూరీ సమీపంలో తీరం దాటే అవకాశం**

**కోస్తాంధ్రలో పిడుగులతో వర్షాలు పడే ఛాన్స్**

**అమరావతి,జూలై19(పీపుల్స్ మోటివేషన్):**

బంగాళాఖాతంలో ఒడిశా, ఉత్తరాంధ్ర మీదుగా కొనసాగుతున్న అల్పపీడనం వాయుగుండంగా బలపడింది. వాయవ్య దిశగా పయనించి.. పూరీ సమీపంలో శనివారం తెల్లవారు జామున తీరం దాటే అవకాశం ఉంది. ఆ తర్వాత క్రమంగా బలహీనపడనుంది. దీని ప్రభావంతో శనివారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయి. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదాదవరి, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముంది. గుంటూరు, బాపట్ల, పల్నాడు, నెల్లూరు, కర్నూలు అనంతపురం, శ్రీ సత్యసాయి, వై.యస్.ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా



పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అత్యవసర సహాయక చర్యల కోసం 3 ఎస్డీఆర్ఎఫ్, 2ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో వరద ప్రవహిస్తున్న వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయొద్దని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## వైసిపి హయాంలో.. చేపట్టిన పనుల్లో డొల్ల

**మంజూరైన నిధులకు, పనులకు కానరాని పొంతన**

**ఉద్దానం వాటర్ ప్రాజెక్ట్ పై మాజీ సీఎం జగన్ హడావిడి**

**ఇచ్ఛాపురం పర్యటనలో అధికారులతో మంత్రి రామ్మోహన్ సమీక్ష**




5

శనివారం । జూలై । 20 । 2024

02 జనరల్ న్యూస్

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## సంపాదకీయం

### వ్యవసాయానికి అండ కావాలి !

వ్యవసాయానికి అండగా నిలిచి దానిని పండగ చేస్తేనే దేశం సుభిక్షంగా ఉంటుంది. మనది వ్యవసాయిక దేశం. ఈ విషయాన్ని మరచి పాలకులు వ్యవసాయ అభివృద్ధి ప్రణాళికల విషయంలో పెద్దగా శ్రద్ధ చూపడం లేదు. పారిశ్రామిక రంగానికి ఇచ్చిన ప్రోత్సాహం ఇవ్వడం లేదు. ఈ రంగానికి ప్రోత్సాహం ఇచ్చి, ఆధునీకరస్తే దేశ ఆర్థిక పరిస్థితి మారుతుంది. వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తే ఉపాధి, ఉద్యోగావకాశాలు పెరుగుతాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్త బలపడుతుంది. బడ్జెట్ చర్చల్లో ఎక్కడా వ్యవసానికి పెద్దపీట వేసిన దాఖలాలు లేవు. దేశంలో ఆర్థిక వ్యవస్థ కుదేలవుతున్నా ఇప్పటికీ మనలను కాపాడుతున్నది వ్యవసాయమే. ఈ విషయం గుర్తించ, నిపుణలు సలహాలు తీసుకుని ముందుకు సాగాలి. ఎందుకనో పాలకులు ఎవరు వచ్చినా ఈ దిశగా కృషి చేయడం లేదు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని ప్రకటించిన ప్రధాని మోడీ తన పదేళ్ల కాలంలో వ్యవసాయాభివృద్ధికి గట్టి చర్యలు తీసుకోలేదు. రైతులు ఆందోళన చెందుతున్నా పట్టించుకోలేదు. రైతులు ఎవరికి వారు తమ స్వశక్తితో పంటలు పండిస్తూ పోతున్నారు. అప్పులపాలవు తున్నారు. ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అయినా ప్రభుత్వాల్లో కదలిక రావడం లేదు. రైతులకు ఆత్మాభిమానం ఎక్కువ. చేసిన అప్పులు తీర్చలేకపోతే పొలాలు అమ్ముకుని, వ్యవసాయం మానుకోవడం లేదా ఆత్మహత్య చేసుకోవడం చూస్తున్నాం. ఈ పరిస్థితిని మార్చగలిగే పాలకులు రావడం లేదు. ఇకపోతే తెలంగాణలో రైతురుణమాఫీ వల్ల తాత్కాలికంగా రైతులకు ఊరట దక్కనుంది. ఇది శాశ్వత సమస్య పరిష్కారం చూపదు. అలాగే రుణమాఫీలను ఇకముందు ప్రకటించే అవసరం రాకుండా చూసుకోవాలి. అందుకు అనుగుణంగా బలమైన వ్యయసాయ విధానం అవలంబించాలి. వ్యవసాయానికి ఏమి అవసరమో గుర్తించి ముందుకు సాగాలి. అయితే రుణమాఫీని కూడా తప్పుపట్టి పబ్బం గడుపుకోవాలని రాజకీయా పార్టీలు చూస్తున్నాయి. అలాకాకుండా రైతులు బాగు పడేందుకు తమవద్ద ఉన్న పరిష్కారాలు చెబితే బాగగుంటుంది. రుణమాఫీని కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యతిరే కించిన తీరు ఆశ్చర్యాన్ని కలిగించింది. స్థానిక ఎన్నికల్లో లబ్ది పొందేందుకే రుణమాఫీ చేశారని బండి విమర్శించడం దారుణం. రుణమాఫీ చేయకుంటే ఎప్పుడని అడుగుతారు. చేస్తే.. ఇలా విమర్శలకు దిగుతారు. కెటిఆర్ అయితే అధికారం తమది కాదు కనుక తామున్నదే విమర్శలు చేయడానికి అని ఫిక్స్ అయ్యారు. అందుకే ఆయన అడద్డిడ్డంగా విమర్శలు చేస్తూనే ఉంటారు. కెటిఆర్ బాటలోనే బండి, ఇతర బిజెపి నేతలు విమర్శించడమే సహేతుకంగా లేదు. ఎందుకంటే కేంద్రంలో మోడీ ప్రభుత్వం వ్యవసాయాన్ని ఆదుకునే ప్రయత్నం చేయడం లేదు. ఆదుకునే ప్రయత్నాలు చేస్తున్న రాష్ట్రాలను అభినందించడం లేదు. కేవలం రాజకీయాలు చేయడమే వీరు కూడా పనిగా పెట్టుకున్నట్లుగా ఉంది. నిజానికి ప్రజా ప్రభుత్వాలు రైతాంగం పడుతున్న కష్టాలను గుర్తించి, వారి పురోగతిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం తెలంగాణ రైతాంగానికి ఏక కాలంలో రూ.2 లక్షల రుణమాఫీ అంద జేయడం నిజంగానే అభినందించాల్సి విషయం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముందుక రావడం మంచి పరిణామం. అయితే ఇది పూర్తిగా రైతుల జీవితాలను బాగుచేస్తుందని చెప్పలేం. ఇది మంచి ప్రయత్నం గానే చూడాలి. ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ అనే అంశం దేశంలోనే అత్యంత సాహసోపేత నిర్ణయం. ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి ఊతమివ్వడం అనివార్యం కావాలి. దేశానికి వెన్నెముక రైతు అంటూ ప్రకటనలు ఇవ్వకుండా వారికి వెన్నుదన్నుగా ఉండాలన్న సంకల్పం కావాలి. సాగునీటి రంగాన్ని వృద్ధి చేసేందుకు ప్రాజెక్టులు నిర్మించి వాటిని అందుబాటులోకి తేవాలి. సాగునీరు అందుబాటులోకి వచ్చాక, విద్యుత్ కూడా అందుబాటులో ఉండేలా చేయాలి. మార్కెట్లను బలోపేతం చేసిన మద్దతు ధరలకు ధాన్యం కొనుగోలు చేయగలగాలి. పంటలు ఏవి వేయాలో, ఏవి వేస్తే లాభమో కూడా రైతులను చైతన్యం చేయాలి. విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచి సాగునీరు. విద్యుత్ ఇస్తే రైతులు బంగారం పండిస్తారు. దేశానికి కడుపు నిండా బువ్వ పెడతారు. ఈ దిశగా ప్రభుత్వాలు ఆలోచన చేయాలి. అందుకు కార్యాచరణ సిద్ధం చేయాలి. ఇంతకాలంగా దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న పల్లెలను, కర్షకులను ప్రకృతిని నిర్లక్ష్యం చేయడంతోనే వ్యవసాయ రంగం దెబ్బతింటున్నది. అందుకే ఆహార పదార్థాలు దిగుమతి చేసుకునే దుస్థితి ఏర్పడింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పట్టించుకోక పోవడంతో పేదరికం ఇంకా విలయతాండవం చేస్తున్నది. రైతుల ఆత్మహత్యలు, నేతన్నల ఆకలిచావులు ఆగడం లేదు. సాగు, తాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. రుణమాఫీకి రేవంత్‌రెడ్డి రూ.31వేల కోట్లు ఖర్చు చేయబోతున్నారు. మానవీయ కోణంలో ఆలోచిస్తే కేవలం తెలంగాణ రాష్ట్రం మాత్రమే ఇంత పెద్ద మొత్తంలో రైతు రుణమాఫీ కోసం ఖర్చు చేస్తున్నది. అంతేకాక రైతు భరోసా కోసం రూ.8 నుంచి రూ.10 వేల కోట్లు, పంట బీమా, రైతు బీమాకు రూ.5 నుంచి పది వేల కోట్లు ఖర్చు పెడుతున్నది. ఇవే గాక పంట రుణాలు, ఇతరత్రా రుణాల రాయితీల కోసం వేల కోట్లు ఖర్చు చేస్తున్నది. ఇవన్నీ పెట్టుబుడుగలుగానే గుర్తించాలి. రైతే దేశానికి వెన్నెముక అని ఉపన్యాసాలిచ్చి వెడుతున్నారే తప్ప, రైతుల జీవితాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చేవారెవ్వరూ కారనరావడం లేదు. పంటలకు బీమా అందించలేకపోయారు. కొత్త వ్యవసాయ విధానాలు అవలంబించాల్సి ఉంది. ఇందుకు తెలంగాణలో అడుగు పడాలి. అప్పుడు దేశమంతా తెలంగాణ మోడల్ అని అభినందిస్తారు. రైతులు కూడా కష్టపడడానికి మరింత ముందుకు వస్తారు. ఈ దిశగా రేవంత్ ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించాలి.

## రేవంత్ చిత్రపటానికి ఎమ్మెల్యే పాలాభిషేకం

**ఏకమొత్తంగా లక్ష రుణమాఫీ ఆనందదాయకం**

**హైదరాబాద్,జూలై19(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణెశిష్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఒకేసారి రూ. లక్ష రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే మాట కట్టుబడి ఉంటుందని.. గత ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా పక్షపాత ధోరణితో వ్యవహరిస్తూ ఆ పార్టీ నాయకులకే ఇచ్చేవారని అన్నారు. అనంతరం కాంగ్రెస్ యూత్ నాయకుడు సంతోష్ యాదవ్ తలపెట్టిన స్కూల్ విద్యార్థులకు బుక్స్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. బోయిన్ పల్లి కూరగాయల మార్కెట్, రెజిమెంటల్ బజార్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# బైడెన్ పట్ల డెమొక్రట్లలో అసమనం

**అభ్యర్థిత్వం మార్చాలన్న డిమాండ్**
**తప్పకుంటేనే మంచిదన్న ఒబామా**
**కమలాహ్యారిస్ వైపు అందరి చూపు**

**వాషింగ్టన్,జూలై19(పీపుల్స్ మోటివేషన్):**

అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఉత్కంఠ రేపుతున్నాయి.. ఓ వైపు దాడి తర్వాత మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తనదైన శైలిలో దూకుడుతో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.. మరోవైపు ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ కూడా ప్రచారాన్ని నిర్వహిస్తున్నప్పటికీ.. డెమొక్రాట్లలో ఆయన ఆరోగ్య పరిస్థితి పార్టీలో టెన్షన్ పుట్టిస్తోంది.. ఇలా అమెరికా అధ్యక్ష ఎన్నికల వేళ అధికార డెమొక్రాటిక్ పార్టీలో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రస్తుత అధ్యక్షుడు, డెమొక్రాటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి జో బైడెన్ తీరు, వ్యవహార శైలి పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ.. ఆయనను మార్చాలనే డిమాండ్లు సొంత పార్టీలోనే వెల్లువెత్తుతున్నాయి. బైడెన్‌కు ప్రత్యామ్నాయం కమలా హ్యారీస్ అన్న విషయం బాగా వినిపిస్తోంది. ఈ విషయాన్ని బైడెన్ వర్గాలు కూడా నిజమే అన్నట్లు తలూపుతున్నారు. దాదాపు చాలా మంది బైడెన్ కంటే కమలా హ్యారిస్ బెటర్ అంటూ పేర్కొంటుండటం సంచలనంగా మారింది.. ఈ ఏడాది నవంబర్‌లో జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రటిక్ పార్టీ తరపున జో బైడెన్ మరోసారి రేసులో పాల్గొనేందుకు ఆసక్తిగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఇటీవల ఆయన మతిమరుపు సమస్యతో



బాధపడుతున్నారు. పలుమార్లు సభల్లో వింతగా ప్రవర్తించారు. దీనికి తోడు ప్రత్యర్థి రిపబ్లికన్ నేత ట్రంప్.. ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. దీంతో బైడెన్ కు వ్యతిరేకంగా డెమొక్రాట్లలో అసహనం వ్యక్తం అవుతోంది. ఎన్నికల్లో పోటీ చేసే అంశంపై జో బైడెన్ పునరాలోచించాలని భావిస్తున్నట్లు మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తెలిపారు. బైడెన్ విజయావకాశాలు సన్నగిల్లినట్లు ఒబామా అంచనా వేస్తున్నారు. బైడెన్ తన అభ్యర్థిత్వాన్ని మరోసారి ఆలోచించాల్సి వస్తుందన్నారు. వాషింగ్టన్ పోస్టుకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఒబామా ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని తమ పార్టీ నేతలకు కూడా చెప్పినట్లు ఒబామా పేర్కొన్నారు. ఒబామా దేశాధ్యక్షుడిగా ఉన్న సమయంలో.. 2009 నుంచి 2017 వరకు జో బైడెన్ ఉపాధ్యక్షుడిగా చేశారు.

ఈసారి రేసు నుంచి బైడెన్ తప్పుకోవాలని చాలా మంది డెమొక్రాట్లు అభిప్రాయ పడుతున్నారు. ఇక ఒబామా కూడా అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం గమనార్హం. ప్రస్తుతం బైడెన్ కోవిడ్‌తో బాధపడుతున్నారు. ఆయన తన ఇంట్లోనే ఉన్నారు. కానీ తన వయసు, ఫిట్‌నెస్ విషయంలో వస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు. వైట్‌హౌజ్‌కు రేసులోనే ఉన్నట్లు కూడా వెల్లడించారు. గతవారం రిపబ్లికన్ ప్రత్యర్థి డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన డిబెట్‌లో బైడెన్ తడబడ్డారు. కొన్నిసార్లు అసంబద్ధమైన వ్యాఖ్యలు చేశారు. ఈ పరిణామాలు డెమొక్రాట్లను కలవరానికి గురిచేస్తున్నాయి. రెండోసారి అమెరికా అధ్యక్షునిగా సర్వీస్ చేసేందుకు ఆయన సమర్థత సరిపోదనే మాట వినిపిస్తోంది. అంతేకాకుండా ఇటీవల న్యూస్ ఏజెన్సీలు జరిపిన సర్వేలు కూడా బైడెన్‌కు ప్రత్యామ్నాయం కమలా హరీస్ అని చెబుతున్నాయి. ఈ సర్వేల్లో ట్రంప్–బైడెన్ ఇద్దరి కంటే 6 పాయింట్ల ముందంజలో కమలా హరీస్ ఉన్నారట. డెమొక్రాట్లలోని 10మందిలో ఆరుగు కమలా హ్యారిస్ కు మద్దతు తెలపగా.. ఇద్దరు సూటవ్వరని.. మరో ఇద్దరు తెలియదని చెప్పినట్లు ఓ సర్వే తెలిపింది.. మెజారిటీ డెమొక్రాట్‌లు కమలా హారిస్ వైపు నిలుస్తుండటం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.. ఈ క్రమంలోనే అధ్యక్ష ఎన్నికల బరి నుంచి తప్పుకోవాలని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌పై ఒత్తిడి పెరుగుతోంది. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌ను ఓడించే సత్తా ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌కు ఉందని పలువురు ఆమెకు మద్దతు తెలుపుతున్నారు.

## మైక్రోసాఫ్ట్.. ఆపరేటింగ్ సర్వర్లు బ్రేక్ డౌన్

**ప్రపంచ వ్యాప్తంగా విమాన సర్వీసులకు బ్రేక్**
**ఆపరేటింగ్ సిస్టమ్ దెబ్బతినడంతో పలు కంపెనీల్లో సమస్యలు**

**న్యూయార్క్,జూలై19(పీపుల్స్ మోటివేషన్):**

మైక్రోసాఫ్ట్.. ఆపరేటింగ్ సర్వర్లు బ్రేక్ డౌన్ కావటంతో.. ప్రపంచ వ్యాప్తంగా విమాన సర్వీసులకు బ్రేక్ పడింది. అమెరికా, ఆస్ట్రేలియాల్లో దేశాల్లో ఎక్కడి విమానాలు అక్కడే ఆగిపోగా.. ఇండియాలో మాత్రం కొన్ని ఎయిర్ పోర్టుల్లో టికెట్ల బుకింగ్ కాకపోవటం వంటి సమస్యలు తలెత్తాయి. కంప్యూటర్లలో మైక్రోసాఫ్ట్ సాఫ్ట్ వేర్ ద్వారా ఆపరేటింగ్ చేసే అన్ని కంపెనీల్లో ఇదే సమస్య తలెత్తింది. మైక్రోసాఫ్ట్ సేవలకు అంతరాయం కలిగింది. ప్రపంచవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ క్రౌడ్ స్ట్రైక్ సమస్య ఏర్పడింది. దీంతో మైక్రోసాఫ్ట్ కు




సంబంధించిన పలు సేవలు నిలిచిపోయాయి. ఫలితంగా పలు సాఫ్ట్ వేర్ సంస్థలతోపాటు బ్యాంకులు, విమాన సర్వీసులు నిలిచిపోయాయి. ఇండియాలో కూడా సమస్య ఏర్పడింది. ఇండియా కు చెందిన పలు ఎయిర్ లైన్స్ ఇండిగో, ఆకాశ, స్పైస్ జెట్ విమానాలు ఉదయం 10.45 గంటల నుంచి నిలిచిపోయాయి. మైక్రోసాఫ్ట్ విండోస్ ఆధారంగా పనిచేసే ల్యాప్ టాప్ లు , మైక్రోసాఫ్ట్ 360 ఆధారంగా పనిచేసే సర్వీసులపై ఎక్కువగా ప్రభావం చూపింది. అంతేకాదు ఈ సర్వీసులను పొందుతున్న బ్యాంకులు, ÷నాన్షియల్ కంపెనీ?ల, మీడియా సంస్థల్లో పనులు నిలిచిపోయాయి. మైక్రో సాఫ్ట్ సర్వర్లు పనిచేయకపోవడం వల్లనే ఈ సమస్య తలెత్తి ప్రపంచవ్యాప్తంగా విండోస్ ల్యాప్ టాప్ లు పనిచేయడం లేదని టెక్నాలజీ నిపుణులు చెబుతున్నారు. దీనిపై సోషల్ మీడియాలో ఫిర్యాదు కూడా చేస్తున్నారే?. తమ ల్యాప్ టాప్ సైబర్ దాడులకు సైతం గురయ్యాయని యూజర్లు గగ్గోలు పెడుతున్నారు. క్లౌడ్–ఆధారిత సర్వీసులలోయూజర్లు సమస్యలను ఎదుర్కొంటు న్నారు. అవుట్టేజ్ డిటెక్షన్ ప్లాట్ఫారమ్ డౌన్ డిటెక్టర్ కు ప్రపంచవ్యాప్తంగా ఈ సర్వీసుల అంతరాయం కలిగింది. 74 శాతం మందియూజర్లు మైక్రోసాఫ్ట్ స్టోర్లోకి లాగిన్ అవ్వడంలో ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. అయితే 36శాతం మంది యూజర్లు యాప్ లో సమస్యలను ఎదుర్కొంటున్నారు. అంతేకాదు మైక్రోసాఫ్ట్ విండోస్ ఓఎస్‌తో పనిచేసే ల్యాప్ టాప్ లు ప్రపంచవ్యాప్తంగా షట్ డౌన్ అవుతున్నాయి. యూజర్లు బ్లూ స్క్రీన్ ఆఫ్ డెత్లోపాన్ని ఎదుర్కొంటున్నారు. శుక్రవారం ఉదయం 10.30 గంటల తర్వాత చాలా మంది యూజర్లు ల్యాప్ టాప్‌లు రీస్టార్ట్ అవడం ప్రారంభించాయి. మొదట్లో మామూలు అప్డేట్ వల్ల ఇలా జరుగుతోందని అనుకున్నారంతా.. అయితే దాదాపు అన్ని విండోస్ ల్యాప్ టాప్ లలో ఈ పరిస్థితి ఒకదని తర్వాత ఒకటి కనిపించడంతో ఆందోళనకు గురయ్యారు. ల్యాప్ టాప్ లు రీస్టార్ట్ అవుతున్నాయి.. మళ్లీమళ్లీ అప్డేట్ అవడంతోపాటు బ్లూ స్క్రీన్ కనిపించింది.

## కోరికలకు కళ్లెం వేయాలి! (ఆధ్యాత్మిక చింతన)

**తిరుమల,జూలై19(పీపుల్స్ మోటివేషన్):**

కోరికలే అనర్థానికి హేతవురు. అది కావాలి..ఇది కావాలి అని అనవసరమైన కోర్కెలతో మనిషి జీవితాన్ని నరకప్రాయం చేసుకుంటున్నాడు. ఉన్నంతలో బతకడం అవసరం. అందుకే పెద్దలు గొంగడి ఉన్నంత కాలు చాపుకోవాలని అంటారు. అంటే మన స్థోమతకు తగ్గ ఆలోచనలు మాత్రమే చేయాలి. కోరకిలను అదుపులో పెట్టుకోవాలి. వాటికి కళ్లెం వేయాలి. యవ్వనంలో ఉంటే ముసలితనం వచ్చేస్తుందని భయపడతాం. ధనవంతులమైతే అనుకోకుండా పేదవాళ్లమైపోతామేమో అని భయపడతాం. ఏ స్థితిలోనూ భయం కలిగించనిది ఒకే ఒక్కటి. అదే వైరాగ్యం. 'నాకు అక్కర్లేదు!' అనుకునే వాడు ఉన్నంత నిర్భయంగా మరెవ్వడూ ఉండడు. 'నాకిది కావాలి!' అనుకుంటే వంద రకాల తాపత్రయాలు పడాల్సిందే. శివుడు మన్మథుని గర్వాన్ని నిర్మూలనం చేశాడు. మనం కూడా శివ భక్తులమై సంసారంలో ఉంటూనే కామవాంఛలను జయించాలి. అది గ్రహిస్తే యాభై ఏళ్లు దాటే సరికి కాస్త నెమ్మదిగా వైరాగ్య మార్గంలో పడతాం. అప్పుడు నిర్భయంగా ఉండగలుగుతాం. జీవితంలో ఏదైనా భయం కలిగించేదే. పాండిత్యం సంపాదిస్తే, అంతకన్నా ఎక్కువ పాండిత్యం ఉన్న వాడు వస్తాడని భయపడతాం. అందంగా ఉంటే ఈ అందం దెబ్బతింటుందేమోనని భయపడతాం. ఆ గర్వాన్ని జయించాలంటే పార్వతీపరమేశ్వరులిద్దరినీ మనం ఆశ్రయించాలి. నారదుడు మొదలుకుని ముఖ్యమైన మునులందరూ నిరంతరం భగవంతుని ధ్యానంలో గడిపారు. వారి మనః పద్మాలలో శివుడు తుమ్మెదలా విహరిస్తున్నాడు. మనమూ అలా నిరంతరం భగవంతుని ధ్యానంలో గడుపుదాం. మనస్సులో భక్తి తప్ప మరేమీ ఉండకూడదు. 'అంతా నువ్వే!' అని భగవంతుణ్ణి వేడుకోవాలి. దేశం బాగుపడటానికి, జీవితం బాగుపడటానికి ఆధ్యాత్మికతను మించిన మార్గం లేదు. శంకరాచార్యుల నుంచి వివేకానందుల వరకు ఇదే ఆచరించి చూపారు. కావాలను కుంటేనే సమస్యలు వచ్చి పడతాయి. అందువల్ల తాహతుకు మంచి కోరికలను కోరుకుంటే సమస్యలు చుట్టుముడతాయి.

## ఒకేసారి రుణమాఫీ హామీ ఏమయ్యింది

**రైతుల్లో ఆందోళన మిగిల్చిన కాంగ్రెస్**
**జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**



**హైదరాబాద్,జూలై19(పీపుల్స్ మోటివేషన్):**

రైతులకు కేసీఆర్ ఆనందాన్నిస్తే.. కాంగ్రెస్ ఆందోళన మిగిల్చిందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్నదని విమర్శించారు. ఒకేసారి రుణమాఫీ చేస్తామన్నా హామీ ఏమైందని ప్రశ్నించారు. రైతుల రుణమాఫీ కోసం రూ.6 వేల కోట్లు మాత్రమే విడుదల చేశారన్నారు. రైతులకు కాంగ్రెస్ చేసింది గోరంత.. కొండంతలుగా గొప్పలు చెప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యేలు వివేకానంద, కోవాలక్ష్మితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ హయాంలో మొదటి విడుతలో 35 లక్షల మంది రైతులకు రూ.17 వేల కోట్లు చెల్లించామన్నారు. ఆంక్షల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రుణమాఫీని కొందరికే పరిమితం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయన్నారు. రైతుభరోసా కింద రైతులకు వెంటనే పెట్టుబడిసాయం అందించాలని డిమాండ్ చేశారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. కాంగ్రెస్ నేతల సంబురాల్లో సిద్దిపేట కలెక్టర్ పాల్గొనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. వ్యవసాయాన్ని పండుగ చేసింది కేసీఆర్ మాత్రమేనని వెల్లడించారు. రైతుబంధు కింద కేసీఆర్ రూ.70 వేల కోట్లు ఇచ్చారని గుర్తుచేశారు. 3 కోట్ల టన్నుల ధాన్యాన్ని కేసీఆర్ హయాంలో రైతులు పండించారని తెలిపారు. రైతులకు కేసీఆర్ ఆనందాన్నిస్తే.. కాంగ్రెస్ ఆందోళన మిగిల్చిందని విమర్శించారు. కేసీఆర్ కట్టించిన రైతు వేదికల్లో కాంగ్రెస్ సంబురాలు చేసిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులకు బూతులు తప్ప రైతులపై శ్రద్ధలేదని విమర్శించారు. సీఎం హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి అబద్దాలు మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే వివేకానంద విమర్శించారు. ప్రజల గుండెల్లో కేసీఆర్ ఉన్నారని చెప్పారు. కేసీఆర్ ఏం చేశారో రైతులకు తెలుసని వెల్లడించారు. కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు. రైతు భరోసా ఎందుకు ఇవ్వడం లేదని ఎమ్మెల్యే కోవాలక్ష్మి ప్రశ్నించారు. ఎమ్మెల్యేలుగా గెలిచిన తర్వాత ప్రభుత్వం నుంచి అభివృద్ధికి ఒక్క పైసా రాలేదని విమర్శించారు. రేవంత్‌రెడ్డి సీఎంలా వ్యవహరించాలి తప్ప.. పీసీసీ అధ్యక్షుడిగా కాదన్నారు. కేసీఆర్ హయాంలో అందరు ఎమ్మెల్యేలను ఒకేలా చూశారని గుర్తుచేశారు.

తెలుగు దినపత్రిక


# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

శనివారం । జులై । 20 । 2024



# మౌలిక సదుపాయాలు కల్పించి టిడ్కో గృహాలు అందిస్తాం





**రాష్ట్ర మంత్రి టి.జి భరత్**

**పేదలకు నివాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం.. మంత్రి భరత్**

**జగన్నాథగట్టుపై రూ.1.38 కోట్లతో మహిళా మార్ట్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి**

**కర్నూలు, జూలై 19 (పీపుల్స్ మోటివేషన్):-**


పేదల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్మించిన టిడ్కో ఇళ్లు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి పేదలకు అందజేస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. పేదలకు నివాసం కల్పించాలనే ఉద్దేశంతోనే గతంలో టిడిపి ప్రభుత్వం టిడ్కో గృహాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం నగర శివార్లలోని జగన్నాథ గట్టు పై కర్నూలు నగరపాలక సంస్థ పి యం ఏ వై(అర్బన్) టిడ్కో కాలనీ నందు రూ.1.38 కోట్లతో నిర్మించనున్న మహిళా మార్ట్ నిర్మాణానికి మంత్రి టి.జి. భరత్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలకు నివాసాలు కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా టీడ్కో గృహ నిర్మాణాలు చేపట్టిందన్నారు. అయితే తర్వాత వచ్చిన ప్రభుత్వం మిగిలిన నిర్మాణం పూర్తి చేయలేదన్నారు. కేవలం చంద్రబాబు నాయుడుకు మంచి పేరు వస్తుందన్న ఉద్దేశంతోనే టిడ్కో ఇళ్లను పట్టించుకోలేదన్నారు. గత ప్రభుత్వం రంగులు వేయడం తప్ప చేసిందేమీ లేదన్నారు. టిడ్కో గృహాల కోసం లబ్దిదారులు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్నారన్నారు. చివరి దశలో ఉన్న ఈ గృహాలను త్వరలో అన్ని మౌలిక వసతులతో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇంటింటి పర్యటన చేపట్టినపుడు చాలామంది లబ్ధిదారులు టిడ్కో గృహాల విషయంలో చాలా సమస్యలు తనకు తెలిపారన్నారు. వీటన్నింటినీ తప్పకుండా పరిష్కరిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. మహిళా మార్ట్ ద్వారా టిడ్కో నివాసితులకు రీజనబుల్ ధరలకే సరుకులు లభ్యమయ్యేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు. పార్లమెంట్ సభ్యుడు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం కర్నూలు నగరానికి తలమానికముల ఈ గృహాలను ఏర్పాటు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి దేఅని అన్నారు. మన ముఖ్యమంత్రి మహిళల పక్షపాతి అని ఈరోజు మహిళల కొరకు మార్ట్ లను ఏర్పాటు చేపిస్తున్నారని అందులో భాగంగానే ఇక్కడ మహిళా మార్ట్ కు శంకుస్థాపన కార్యక్రమం కూడా జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ ఈ గృహాలలో ప్రస్తుతం 50 కుటుంబాలు నివాసం నివాసం ఉన్నాయని. వీరికి మౌలిక వసతులు కూడా కల్పించామని, గృహాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, ప్రస్తుతం నీటి సౌకర్యాలు కూడా కల్పించామన్నారు. నివాసితుల కొరకు త్వరలో మహిళా మార్ట్ ను కూడా ఏర్పాటు చేయబోతున్నామని అందుకుగాను ఈరోజు శంకుస్థాపన కార్యక్రమం కూడా మంత్రివర్యుల చేతుల మీదుగా చేయడం జరిగిందన్నారు. పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం ఈ గృహాలకు అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేసి లబ్ధిదారులకు త్వరలో అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. మన ప్రభుత్వం మహిళా పక్షపాతిఅని ఇందుకు ఉదాహరణ ఓర్వకల్లులోని మహిళలే అని ఎమ్మెల్యే అన్నారు. ఓర్వకల్లులోని మహిళా గ్రూపు జిల్లాలో, రాష్ట్రాలలోనే కాకుండా విదేశాల్లో కూడా గుర్తింపు తెచ్చారని ఎమ్మెల్యే అన్నారు. కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం ఈ గృహాలను సర్వ సుందరంగా తీర్చిదిద్ది మౌలిక వసతులను త్వరలో కల్పించి లబ్ధిదారులకు ఇవ్వనున్నారని ఎమ్మెల్యే అన్నారు. అంతకుముందు మంత్రి, ఎమ్మెల్యేలు, అధికారులు టిడ్కో గృహాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ,ఏపీ టిడ్కో ఎస్ఈ రాజశేఖర్, డీఈ లు హరికృష్ణ, రవికుమార్ గుప్త, పవన్ కుమార్, ఏఈ లు కౌశియా, వి నాయక్, మహిళా మండలి అధ్యక్షురాలు ముంతాజ్, గౌసియా తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక యంత్రాలతో వరి నాట్లు వేసే విధానం

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉష దయల్...**

**నెక్కొండ, జులై 19 (పీపుల్స్ మోటివేషన్):-**

నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామంలో శుక్రవారం నాడు రైతు కప్పల. బాలరాజు వ్యవసాయ క్షేత్రంలో నూతన పరికరం ద్వారా నాటు వేసే విధానాన్ని రైతులకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉషా దయల్ తెలిపారు. అనంతరం వారు రైతులతో మాట్లాడుతూ నూతన వ్యవసాయ యంత్రాల వాడకంలో చాలా మంది రైతులు వెనుకబడి ఉన్నారని ఇందుకు కారణం సరి అయన అవగాహన లేకపోవడం మరియు కొత్త పద్ధతులను అలవరుచుకొలేకపోవటమే కారణమని వారున్నారు . వరి సాగులో యాంత్రీకరణ వినియోగం పెరిగితే కూలీల అవసరం కూడా చాలా తగ్గుతుందిని తద్వారా పెరుగుతున్న కూలీల కొరత నుండి బయట పడవచ్చు అని తెలిపారు . వరినాట్లును సకాలంలో వేసినపుడే మనకి అధిక దిగుబడులు వస్తాయి. మారుతున్న జీవన శైలితో పాటు తగ్గుతున్న వ్యవసాయ కూలీల సంఖ్య వలన వరినాట్లు నాటేటువంటి పనులను చెయ్యడానికి ఎవ్వరూ ముందుకు రావడం లేదని ఇందుకు ప్రత్యామ్నాయంగా వరినాటు యంత్రాలు మనకి ఎంతగానో ఉపయోగపడతాయి అని వారు రైతులకు సూచించారు . ఇవి ఎప్పటినుంచో ఉన్నపటికీ వీటి యొక్క వాడకం మన రాష్ట్రంలో అంతగా రైతు ఆదరణ పొందలేదు , కానీ ఇప్పుడు వరినాటు యంత్రం వాడవలసిన అవసరం ఎంతైనా ఉందని . ఈ యంత్రంతో వరి నాటు వేయడం వల్ల ఎకరాకు కేవలం 5000 ఖర్చు మాత్రమే వస్తుందని నారుమడి నుంచి నారు మోసే ఖర్చు అధిగమించవచ్చని వారు తెలిపారు. ఎకరానికి కేవలం 12 కిలోల విత్తనాలు మాత్రమే సరిపడునని కూలీల ఖర్చు అధిగమించవచ్చని వారు రైతులకు వివరించారు. 20 రోజుల వేస్తున్న నారును నాటడం వల్ల పిలకల సంఖ్య అధికంగా వస్తాయని ఈ యంత్రంతో నాటు వేయడంతో ద్వారా సాలలో గాలి విశాలంగా ప్రవేశించి చీడపురుగుల ఉధృత తగ్గించి అధిక దిగుబడి వచ్చే అవకాశాలు ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ.నాగరాజు , ఏఈఓ ఎస్. రాజీవ్ లోచన్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## పరిశుభ్రతే... ఆరోగ్యానికి ఆయుష్షువు

**తహశిల్దర్ ఈశ్వరయ్య శెట్టి**



**దేవనకొండ, జూలై 19 (పీపుల్స్ మోటివేషన్):-**

గ్రామీణ ప్రాంతాలలో నివాస గృహాల చుట్టూ పరిశుభ్రత పాటించినప్పుడే అందరు ఆరోగ్యంగా ఉంటారని తహసీల్దార్ ఈశ్వరయ్య శెట్టి అన్నారు. శుక్రవారం మండలము లోని కొత్తపేట గ్రామంలో ఆరోగ్యం పరిశుభ్రత అంశము పై గ్రామ పంచాయతీ కార్యదర్శి నల్లబోతుల సునిత ఎర్పాటు చేసిన సమావేశానికి సర్పంచ్ షేకమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న తహసీల్దార్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యం అన్న నానుడి కి గ్రామ ప్రజలు అందరి సహకరం ఉన్నప్పుడే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ వారివారి గృహాల చుట్టు పక్కల పరిశుభ్రతను పాటించాలన్నారు. అంతరం గ్రామ పురవీధుల్లో పర్యటించి ప్రజలకు పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భముగా గ్రామంలో నెలకొన్న సమస్యలు అదనంగా ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం, మస్తాన్ తాత ముఖద్వారం దగ్గర పారుతున్న నీటిని డ్రైనేజీ ద్వారా గ్రామ బైటకు వెళ్ళేలా చూడాలని,కాలనీల్లో సిసీ రోడ్లు నిర్మాణం, డ్రైనేజీ కాలువలుఏర్పాటు,పెండింగ్ లో ఉన్న హంద్రినీవా కాలువ పనులు త్వరితగతిన చేపట్టాలని గ్రామస్థులు విన్నవించారు పై సమస్యలపై ఉన్నత అధికారులకు నివేదిక పంపుతమన్నారు అనంతరం మధ్యనబోజనాన్ని పరిశీలించి నాణ్యత పాటించాలన్నారు లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి ఆనంద్ కుమార్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సలాం, సర్వేయర్ షఫీఉల్లా, గ్రామ పెద్దలు చాంద్ భాషా, మద్దిలేటి శ్రీను తదితరులు పాల్గోన్నారు.



## బేతంచెర్ల నూతన ఏబీవీపీ నగర్ కమిటీ కార్యదర్శిగా సి.దత్తాత్రేయ



**బేతంచెర్ల, జులై 19 (పీపుల్స్ మోటివేషన్):-**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ విద్యార్థులలో దేశభక్తి నింపుతూ విద్యార్థులను దేశం కోసం పనిచేసేటువంటి కార్యకర్తలుగా తయారు చేస్తూ సమాజ హితం కోసం తయారు చేయడమే విద్యార్థి పరిషత్ లక్ష్యంగా విద్యారంగంలో నెలకొన్నటువంటి సమస్యలను ఎప్పటికప్పుడు విద్యార్థులమైన మనమే సమస్యను పరిష్కరించే దిశగా ఉన్నత అధికారులు ఆలోచింపజేసే విధంగా విద్యార్థి పరిషత్ పోరాటాలు చేస్తుందని రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గేటు ఎర్రి స్వామి గారు ఈ సమావేశంలో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా కన్వీనర్ రవిశంకర్ బేతంచెర్ల నూతన కమిటీని ప్రకటించడం జరిగింది. నగర సహాయ కార్యదర్శులుగా శ్రీనివాసులు, శివ తదితర విద్యార్థి నాయకులను ఎన్నుకోవడం జరిగింది.

## సమస్యలున్న పొలం ప్లాట్లు సందర్శించిన ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి



**బాధితులకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే**

**పెబ్బేరు, జులై 19 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మునిసిపాలిటీ, రెవెన్యూ పరిధిలో బాధితుల తో పాటు ఎమ్మెల్యే కలియతిరిగాడి, అదేవిధంగా శ్రీనివాస,కనకదుర్గ, వెంచర్లు, భూములు,458,545,555 సర్వే నెంబర్ లో గల సమస్యను స్థానిక కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుక వెళ్లగా వారు వెంబడే స్పందించి శుక్రవారం సమస్య ఉన్న భూమి, ప్లాట్ లను సందర్శించారు.బాధితులు ఎమ్మెల్యే ముందు వారి సమస్యను వివరించారు.సమస్యను విన్న ఎమ్మెల్యే ఓఆర్సి ప్రక్రియను మొదలుపెట్టిన ఆర్డీఓ తో బాధితులకు చట్టప్రకారం న్యాయం జరగాలని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేను పై అధికారులతో దగ్గర ఉండి ఇట్టి రైతులకు మరియు ప్లాట్ దారులకు న్యాయం చేస్తానని వారు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్లాట్ బాధితులు,రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రముదిరాజ్ మహాసభ గోడపత్రిక ఆవిష్కరణ

**పాల్గొన్న ముదిరాజ్ మత్స్యకారులు నాయకులు**

**మత్స్యకారుల అభివృద్ధికి 75% సబ్సిడీ మంజూరు చేయాలి**




**పెబ్బేరు, జులై 19 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మున్సిపల్ పట్టణంలో ఉన్న మత్స్య పారిశ్రామిక సంఘ భవనం, మండల పరిధిలో ఉన్న ముదిరాజులు అధిక నంఖ్యలోపాల్గొని, బీసీ.డీ లో ఉన్న ముదిరాజులు బీసీ.ఏ లోకి మార్చాలని, ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు నిధులు మంజూరు చేయాలని, చెరువులపై, కుంటలపై, అదేవిధంగా చేపలు పట్టే జాలర్లకు సంపూర్ణ హక్కులు కల్పించాలని, మత్స్యకారుల అభివృద్ధికి 75% సబ్సిడీ మంజూరు చేయాలని ఎప్పటినుంచో ముదిరాజులు మొరపెట్టుకున్న గత ప్రభుత్వాలు ముదిరాజ్ లకు అన్యాయం చేసిందని ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గోనెల బాలస్వామితెలిపారు. తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముదిరాజుల ఘోష, సి.ఎం. రేవంత్ రెడ్డికి తెలియజేయుటకు రెవెన్యూ శాఖకు వినతి పత్రం ఇచ్చుట గురించి శుక్రవారం సాయంత్రం ముదిరాజ్ సంఘం భవన్ దగ్గర గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో గోనెల బాలస్వామి, సొప్పరి బీచుపల్లి,కురుమూర్తి,మహేష్, భీముడు, సహదేవుడు,లక్ష్మయ్య, సంగనమోని.శ్రీనివాసులు,బక్కన్న, గొడుగు.శాంతన్న, ఎల్లస్వామి,జి.బాలవర్ధన్ దేవిప్రసాద్,కె.వినోద్ కుమార్,జి.భాను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## ఎమ్మెల్యే విరుపాక్షి ని సన్మానించిన తోటి జడ్పిటిసిలు



**ఆలూరు, జూలై 19 (పీపుల్స్ మోటివేషన్):-**

శుక్రవారం రోజు కర్నూల్ జిల్లా పరిషత్ సమావేశాలకు హాజరైన ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి తోటి జడ్పిటిసిలు మా విరుపాక్షి మాతోపాటు రెండున్నర సంవత్సరాలుగా జడ్పిటిసిగా పనిచేసిన మంచి వ్యక్తి సౌమ్యుడు అత్యంత ప్రజాదరణ గల నాయకుడు మా 52మంది జడ్పీటీసీల లో విరుపాక్షి ఎమ్మెల్యే కావడం సంతోషించదగ్గ విషయం కావున ఇంకా ఎంతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన్ని అందరూ ప్రేమానురాగాలతో శాలువా పుష్పబుచ్చాలతో సన్మానించడం జరిగింది. విరుపాక్షి మాట్లాడుతూ.. ఇంతమంది ప్రజా ప్రతినిధుల గుండెల్లో స్థానం సంపాదించుకోవడం ఆ దేవుడు నాకు ఇచ్చిన వరం మీకు ఎల్లవేళలా నా అండదండలు ఉంటాయని తెలపడం జరిగింది.

## కరివేముల గ్రామంలో డ్రైడే ఫ్రైడే నిర్వహించిన వైద్య సిబ్బంది





**దేవనకొండ, జూలై 19 (పీపుల్స్ మోటివేషన్):-**

శుక్రవారం కరివేముల గ్రామంలో దేవనకొండ వైద్య సిబ్బంది మరియు ఆఫీసర్ సాయిబాబా గారి ఆధ్వర్యంలో గ్రామంలో డ్రై డే ఫ్రైడే నిర్వహించడం జరిగింది గ్రామంలో నీరు నిల్వ ఉన్న డ్రమ్ములను గచ్చులను పరిశీలించడం జరిగినది లార్వాను ఉన్న డ్రమ్ములను క్లీన్ చేపించడం జరిగింది. అదేవిధంగా కరివేముల గ్రామంలోని స్కూల్లో మరియు కరిడికొండ గ్రామ స్కూల్లో విద్యార్థులకు సీజనల్ వ్యాధుల గురించి వివరించడం జరిగింది మన పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గుంతలను పూడ్చేయాలి మరియు నీటినిలో ఉన్న గుంతల పైన బ్లీచింగ్ పౌడర్ ను వెల్లాలని తెలియజేశారు తదుపరి విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇందులో ఎం పి హెచ్ సి ఓ రంగస్వామి సూపర్వైజర్ మరియు గ్రామ %మీాఞూాచీవీ% ఆశలు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**శ్రీరంగాపూర్/ వనపర్తి, జులై 19 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ఎంపీడీవో కార్యాలయం లో లబ్ధిదారులకు అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అర్హులకు అందించడమే మా లక్ష్యం అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ మురళి గౌడ్, శ్రీరంగాపూర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి చర్ల శ్రీహరి రాజు , కాంగ్రెస్ నాయకులు సయ్యద్ వహీద్, పసుల రాజ వర్ధన్, సయ్యద్ నవీద్,మదనకారి సాయి నందన్, తోట రాఘవేంద్ర, వెటర్నరీ సురేష్, పసుల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై గళం విప్పిన విరుపాక్షి





**ఆలూరు, జూలై 19 (పీపుల్స్ మోటివేషన్):-**

శుక్రవారం రోజు కర్నూలు జిల్లా పరిషత్ లో సమావేశాలకు హాజరైన ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి వివిధ ప్రజా సమస్యలపై గళం విప్పారు ఆలూరు నియోజకవర్గం లో రోడ్లు నీళ్ల సమస్య తీవ్రంగా ఉండడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు సత్వర చర్యల కోసం కలెక్టర్ కి జిల్లా పరిషత్ సమావేశంలో తెలపడం జరిగింది. ముఖ్యంగా ఆస్పరి మండలంలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉండడం వల్ల ప్రజల అవస్థలు పడుతున్నారు వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించండి అని తెలపడం జరిగింది అదేవిధంగా పాత ప్రాజెక్టులు పరుగులు పెట్టించాలని వాటిలో చిప్పగిరి మండలం నాగరడోనా రిజర్వాయర్ వేదవతి ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేసి అదేవిధంగా హంద్రీనీవా కెనాల్ కు తుమ్ ఏర్పాటుచేసి ఏబిసి కెనాల్ కు సకాలంలోనే నీళ్లు అందించాలని వర్షాకాలం మొదలయ్యే లోపు నియోజకవర్గంలో ఉండే అన్ని రోడ్లకు మరమ్మతులు చేపట్టట్టి గుంతలు పూడ్చాలని తెలపడం జరిగింది. అన్ని విన్న మంత్రి మరియు కలెక్టర్ సత్వర సమస్యలకు పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

# ద్వి చక్ర వాహనదారులకు శిరస్త్రాణము తప్పనిసరి ర్యాగింగు పై అవగాహన సదస్సు






**కర్నూలు, జులై 19 (పీపుల్స్ మోటివేషన్):-**

ద్విచక్ర వాహనదారులకు శిరస్త్రాణము తప్పనిసరి ర్యాగింగు పై స్థానిక సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల నందు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కు సంబందించిన చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ యస్. మనోహరు శుక్రవారం రోజు అనగా 19.07.2024 న సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల నందు అవగాహన నిర్వహించి డబ్యు.పీ. లో గౌరవనీయులైన హైకోర్టు (పిల్)న%శీ%. 116/2024 తీర్పు ప్రకారం ద్విచక్ర వాహనదారులు రక్షిత శిరస్త్రాణాము (హెల్మెట్) మోటారు వాహనాల చట్టం మరియు దాని క్రింద రూపొందించిన నియమాలు శిక్షపరమైన నిభందనలు మొదలైన వాటి యొక్క దుష్ప్రభావాల గురించి, హెల్మెట్ వాడకం ను టూ వీలర్ నడిపే వారికీ అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాల బారినపడకుండా ఖచ్చితంగా శిరస్త్రాణం ధరించాలన్నారు. వాహనదారుని తో పాటు వారితో ప్రయాణించే వారు కూడా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతిఒక్కరు రహదారి నిబంధనలు పాటించాలన్నారు. లమరియు ఈ కార్యక్రమంలో ర్యాగింగ్ నిరోధంపై విద్యార్థులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ర్యాగింగ్ యొక్క దుష్ప్రభావాల గురించి, విద్యా సంస్థలలో ర్యాగింగ్ నిషేధానికి సంబంధించిన శిక్షాపరమైన నిబంధనలు మరియు ర్యాగింగ్ కు పాల్పడిన వ్యక్తుల పై భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ) లోని సంబంధిత సెక్షన్ల ప్రకారం వారికి జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించబడతాయి. నేరం యొక్క తీవ్రతను బట్టి శిక్ష పరిమాణం మారుతుంది అని తెలియజేశారు. ర్యాగింగ్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన నిర్వహించడం మరియు ర్యాగింగ్‌లో పాల్గొనడంపై శిక్షాస్పద నిబంధనలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యార్థులు ర్యాగింగులో పాల్గొన్న అందుకు ప్రోత్సహించిన వారికి శిక్ష విధించబడును, దీని వల్ల విద్యార్థులకు భవిష్యత్ లో సమస్యలు ఏర్పడును. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఎస్.మనోహర, సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శాంతి, డీన్ వై.శౌరియులు రెడ్డి ట్రాఫిక్ సి.ఐ. గౌతమి, సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై మురుగునీరు అధికారులు పట్టించుకోరు

**స్థానికుల నిర్లక్ష్యమూ కారణం**
**ప్రభులుతున్న విషజ్వరాలు**
**ఎంపీడీఓ గారూ మీరైనా స్పందించరూ!**

**ప్యాపిలి, జులై 19 (పీపుల్స్ మోటివేషన్):-**

మండలానికి కూతవేటుదురములోఉన్న కలచట్ల గ్రామంలో మెయిన్ రహదారి లో చాలా దారుణం పక్క ఫొటో చూస్తే అర్థమవుతోంది పల్లెల్లో పారిశుధ్య పరిస్థితి ఎంత దారుణంగా ఉందో. ఇది మండలంలోని కలచట్ల పంచాయితీ దుస్థితి. ఇక్కడ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో బచ్చలి, మురుగు నీరు రోడ్డుపై అడ్డంగా పారుతోంది. ఊరు మధ్యలోని రహదారి వద్ద నుండి చెరువు వరకు మురికి నీరు ఎక్కడికక్కడ నిలువు ఉంటోంది. సంవత్సరమంతా ఇదే పరిస్థితి. అదే మురికి నీటిని తొక్కుకొంటూ నడవడం అక్కడి జనం నిత్యకృత్యమూ జరిగే తంతు. దీంతో దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. విషజ్వరాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే దీనికంతటికీ స్థానికుల నిర్లక్ష్యమూ కారణంగా కనబడుతోంది. ఇష్టారాజ్యాంగ మురుగునీరును రోడ్లపైకి విడిచిపెడుతున్నారనీ, ఇది ఒకరిని చూసి మరొకరు అలవాటుగా మార్చుకున్నారని స్థానికులు దుమ్మెత్తిపోస్తున్నారు. ఇదే పరిస్థితి ఇలాగే ఉంటే ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డ్రైనేజీ వ్యవస్థలులేకపోవంతో మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచి కంపు కొడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్య సమస్య మరీ దారుణంగా ఉందని స్థానికులు విమర్శిస్తున్నారు. పరిస్థితి ఇందుకు భిన్నంగా ఏమీ లేదని గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు. డ్రైనేజీ వ్యవస్థలు లేకపోవడమే పరిశుధ్య సమస్యకు కారణంగా కనబడుతోంది. స్థానిక అధికారులు ఎలాగూ పట్టించుకోరనీ, కనీసం మండల అధికారులైనా స్పందించాలని వేడుకొంటున్నారు. మురుగు నీరు రోడ్లపై పారకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. తద్వారా ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని వేడుకొంటున్నారు.



# ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌కు డాక్టరేట్

**మద్రాస్ ఐఐటి నుంచి పట్టా అందుకున్న శాస్త్రవేత్త**

**చెన్నై,జూలై19(పీపుల్స్ మోటివేషన్):**

ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ మద్రాస్ ఐఐటీ నుంచి పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. శుక్రవారం ఐఐటీ మద్రాస్‌లో జరిగిన 61వ స్నాతకోత్సవంలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో ఆయన డాక్టరేట్‌ను పొందారు. 60ఏళ్ల వయసులో ఆయన పీహెచ్‌డీ పట్టా అందుకోవడం విశేషం. ఈ సందర్భంగా సోమనాథ్ మాట్లాడుతూ... మద్రాస్ ఐఐటీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థ నుంచి పీహెచ్‌డీ పట్టా అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఒక ప్లలెటూరిలో పుట్టి పెరిగిన నేను టాపర్ అయినప్పటికీ ఐఐటీ ప్రవేశ పరీక్ష రాసే ధైర్యం కూడా చేయలేదు. ఇక్కడి నుంచి గ్రాడ్యుయేషన్ చేయాలనే కోరిక మాత్ర ఉండేది. ఆ కల ఇప్పుడు నెరవేరింది. గతంలో ఐఐటీ- బెంగళూరు నుంచి మాస్టర్స్ డిగ్రీ అందుకున్నా. విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నప్పుడే నా జీవితంలో సాధించాల్సిన విషయాలపై శ్రద్ధ పెట్టాలని, వాటిని నెరవేర్చుకునేందుకు నిరంతరం ప్రయత్నించాలని నిర్ణయించు కున్నాను' అని సోమనాథ్ తెలిపారు. కేరళలోని అళెప్పి జిల్లాలో జన్మించిన సోమనాథ్.. అదే జిల్లాలో ఆరూర్‌లోని సెయింట్ ఆగస్టీన్ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యను అభ్యసించారు. ఆ తర్వాత కొల్లంలోని టీకేఎం కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్‌లో ఏరోస్పేస్ ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ పూర్తి చేశారు. ప్రస్తుతం ఇస్రో ఛైర్మన్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3 ప్రయోగం ఆయన సారథ్యంలోనే జరిగింది.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

శనివారం । జులై । 20 । 2024

జనరల్ న్యూస్ 05

# హెల్మెంట్ వాడకపోతే ప్రమాదాలు తప్పవు






## హెల్మెట్ వాడండి ప్రమాదాలు నివారించండి

**పత్తికొండ, జూలై 19(పీపుల్స్ మోటివేషన్):-**

హెల్మెట్ వాడకపోతే ప్రమాదాలు తప్పవు హెల్మెట్ వాడండి మీ పురాణాలను కాపాడుకోండి హెల్మెట్ వాడడం వల్ల మీ ప్రాణాలు సురక్షితం అని పత్తికొండ జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జిఎం ఎస్ భారతి తెలియజేశారు హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మండల న్యాయాధికారి సేవ సంస్థఆధ్వర్యంలో హెల్మెట్ వినియోగం గురించి అవగాహన కార్యక్రమాన్ని వన్ కే వర్క్ జడ్జి ప్రారంభించారు పత్తికొండ కోర్టులో హెల్మెట్ వాడకం గురించి మరియు దాని ఉపయోగాల గురించి తెలియజేశారు మరియు జడ్జి న్యాయాధిపతులు తో కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థుల దగ్గరకు వెళ్లి వారికి హెల్మెట్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించి హెల్మెట్ వాడడం వల్ల మీ ప్రాణాలకు సురక్షితం ఉంటుంది మీ కుటుంబాలకు అండగా నిలుస్తారు ద్విచక్ర వాహనంపై వెళ్లే ప్రతి వాహనదారులు కంపల్సరిగా హెల్మెట్ ను ఉపయోగించాలని లేకపోతే ప్రమాదాలు జరిగి మీ ప్రాణాలు కోల్పోతారని తెలియజేశారు అదేవిధంగా హెల్మెట్ వాడడంతో నీ ప్రాణాలకు రక్షణగా ఉంటుందని తెలియజేశారు. విద్యార్థులతో కలిసి నాలుగు స్తంభాల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి అదేవిధంగా విద్యార్థులు బాగా చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణులై తల్లిదండ్రులకు మంచి పేరుని తీసుకొని రావాలని మంచి మంచి ఉన్నత స్థాయిలు స్థాయిలకు ఎదగాలని తెలియజేశారు మరియు పిల్లలు ఈ వయసులో చెడు అలవాట్లకు బానిసలు కాకూడదని మంచి మార్గంలో నడవాలని వినాలని జడ్జి మరియు న్యాయాధికారులు విద్యార్థిని విద్యార్థులకు మంచి విషయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జ్ మరియు ప్యానల్ అడ్వకేట్ ఎం అశోక్ కుమార్, మధుబాబు, సూరజ్ నబి, నగేష్,దామోదరచారి, బార్ ప్రెసిడెంట్ రంగస్వామి, సీనియర్ అడ్వకేట్, మై రాముడు,గోపాల్ రెడ్డి, తదితరులు న్యాయాధికారులు, అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కనుమరుగవుతున్న కుల వృత్తులు





## రెడిమెడ్ రాకతో రోడ్డున పడ్డ వందల కుటుంబాలు

**పిఠాపురం, జూలై 19 (పీపుల్స్ మోటివేషన్):-**

రోజురోజుకు అంతరించిపోతున్న చేతివృత్తులు ఒకప్పుడు రాజ్యమేలాయి. ప్రతి ఒక్క వస్తువు చేతులతోనే తయారు చేసేవారు,అందువల్ల తయారైన ప్రతి వస్తువు గట్టిగా ధృడంగా ఉండేవి మానవ నాగరికత కుల వృత్తులపై ఆధారపడి ఉండేది. మనిషి పుట్టుక నుండి చావు వరకు ప్రతీది కుల వృత్తులతో అవినావ సంబంధం ఏర్పరచుకుని ఉండేది.ప్రధానంగా కమ్మరి ,కుమ్మరి,కంసాలి,వడ్ల,చాకలి,మేర, ,వడ్రంగులు,స్వర్ణకారులు మంగళి,ఎడ్ల బండ్లు నడిపేవారు.ఇలా వీటికి అధిక ప్రాధాన్యత కలిగి ఒకప్పుడు ఒక వెలుగు వెలిగినవి.కానీ నేడు రెడిమెడ్ దెబ్బకు కుల వృత్తులు కుదేలై తమకు వారసత్వంగా వచ్చిన కులవృత్తులను వదిలి కన్నీటిని ఆపుకుంటూ ఇతర పనుల్లో చేరి తమ బ్రతుకుబండి సాగిస్తున్నారు. నూతన నాగరికత వలన మానవ సంబంధాలు తగ్గి మనిషి సంపాదన కోసం అధిక సమయం కేటాయించడం వలన ఆత్మీయతను కోల్పోతున్నారు.ఒకప్పుడు గ్రామాలలో కమ్మరి కొలిమి వద్ద, వడ్రంగి వద్ద, వాగుల వద్ద, మంగలి (రజక) వారి వద్ద, కుమ్మరి పని వద్ద ప్రజలు తమ వస్తువుల కోసం వెళ్లి కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేసేవారు. అక్కడ వారు తమ అవసరాల కోసమే వెళ్ళినా అందరితో ఆప్యాయంగా మాట్లాడుకుంటూ మంచి చెడు విశ్లే సిస్తు ఆనందంగా ఉండేవారు. కానీ నేడు పల్లెల్లో అలాంటి దృశ్యాలు కనపడవు. ఏ కుల వృత్తి వారైనా వారిని కుల వృత్తితో కాకుండా మామ, బావ, చెల్లి, అక్కా, అంటూ పిలుచుకుంటూ సొంత మనుషుల్లా ఉండేవారు. నాటి కాలంలో మనతో పాటుగా అందరూ బాగుండాలి, అందరం కలిసి ఉండాలని పేద దనిక తేడా ఉండవద్దు ఒక కులం మరో కులంతో చిన్న పెద్ద తేడాలు ఉండొద్దు అనుకునే కావచ్చు. శుభకార్యాలకు, మంచికి, చెడుకు కుల వృత్తుల వారికి పనులు అప్పజెప్పే వారు. మనిషి పుట్టినపుడు బొడ్డు తాడు తెంచెందుకు, పురుడు పోయడానికి గ్రామాలలో మంగలివారినే పిలిచేవారు అది వారు మాత్రమే చేసేవారు, వారు కుట్టిన తెల్లని చొక్కా,డ్రెస్ తప్పనిసరి, పుట్టెంట్రుకలు కార్యక్రమంలోనూ మేర వారిచే కట్టించిన బట్టలు వేసేవరు, మంగలి వారిచే మొదట వెంట్రుకలు తీసేవారు అలా చేసినందుకు వారికి నాడు స్తోమతను బట్టి డబ్బులు, పప్పు దినుసులు ఇచ్చేవారు, పెళ్లి కార్యక్రమానికి కుమ్మరి వారు చేసిన కుండలను వాడుతూ వాటికోసం ఒక ప్రత్యేక కార్యక్రమం చేసేవారు, పెళ్లి తంతులో రజక వారిది ప్రత్యేక పాత్ర, మనిషి చనిపోయిన రోజు చాకలి వారు, మంగలి వారు, వడ్రంగి వారు, కుమ్మరి వారు వీరు చేసే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఉంటుంది. కమ్మరి, వడ్రంగి వాకిట్లో నిత్యం వ్యవసాయ అవసరాల కోసం రైతులతో కిటకిట లడేవి. కులవృత్తి అనేది నేడు చెప్పుకోవడానికి కూడా సిగ్గు పడే రోజులు, కానీ నాడు వారికున్న గౌరవం, మర్యాద వేరు.నాడు దర్జాగా బ్రతికిన దర్జీ నేడు దీన స్థితిలో రోదిస్తున్నారు, రైతులతో కలకల లాడుతు నిప్పు రవ్వలతో ఎర్రగా మండే కమ్మరి కొలిమి లు కానరకుంట ఉన్నవి, చేతి నైపుణ్యం తో కుమ్మరి చేతితో తిరిగే చట్రం నాలుగు ముక్కలై ఎప్పుడో వంట చెరుకైంది, ఆసాములతో నిండుగా ఉండే వడ్రంగి వాకిల్లు నేడు కాంక్రీటు రాల్లచే కప్పబడి ఉన్నవి, బడిషెలు, ఉలులు ఇప్పటితరం వారికి తెలియనే తెలియవు. పండుగకు, పబ్బానికి, జాతరకు, శుభ,అశుభ కార్యాలకు సప్పుడు చేసిన మాదిగ వారి డప్పు డీజే ల ముందు మూగబోయింది. వాగుల వద్ద తియ్యటి జానపద రాగాలతో బట్టల దెబ్బలే దరువులైన చాకలి రేవులు నేడు కొట్టుకొని పోయినవి.పల్లెల్లో పనులు లేక పొట్ట కూటి కోసం బొంబాయి, దుబాయి బటపట్టిన వారెందరో ఉన్నారు.పనుల కోసం పట్నం వెళ్లి పస్తులున్న వారు వేళల్లో ఉన్నారు. వారసత్వంగా వచ్చిన పనిని ఒదులు కోక, తమ కులవృత్తిని బ్రతికించలన్న తపనతో చాలి చాలని డబ్బులతో ఇంకా గ్రామాలలో స్థిరపడ్డ వారు కొందరే. ఎంతో నైపుణ్యం కలిగిన కులవృత్తులు నేడు అంతరించి పోవడం బాదకలిగించే విషయం. రెడిమెడ్ దెబ్బకు కుల వృత్తులు కుదేలై, కాలంతో పోటీ పడలేక కనుమరుగవుతున్న కులవృత్తుల కాపాడే బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ప్రభుత్వాలు కుల వృత్తులపై దృష్టి సారించి వారికి ఆర్థిక తోడ్పాటు నందించి ఆదుకోవాలి. మనం కూడా ఎప్పుడూ రెడిమెడ్ వాటినే కాకుండా కుల వృత్తుల వారి వద్ద కొనుగోలు చేసి వారిని ఆర్థికంగా ఆదుకుందాం మన సంప్రదాయాన్ని కాపాడుకుంటూ మన తోటి కులాలను మనతో ఎదగనిద్దం.మన గ్రామ స్వరాజ్యాన్ని కాపాడుకుందాం.



## కష్టపడితే ఏ రంగంలోనైనా మంచి ఫలితాలు సాధించవచ్చు..ఎం.పి బస్తిపాటి నాగరాజు





**కర్నూలు, జులై 19 (పీపుల్స్ మోటివేషన్):-**

కష్టపడితే ఏ రంగంలోనైనా మంచి ఫలితాలు సాధించవచ్చని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు..నగరంలోని కే.వి.ఆర్ ప్రభుత్వ బాలికల కళాశాల, మరియు టౌన్ మోడల్ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన ఉచిత నోట్ బుక్కులు , బ్యాగుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, విద్యార్థులకు బుక్కులు, బ్యాగులు అందజేశారు.. ఈ సంధర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎం.పి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదువుకున్న తాను ఎంతో కష్టపడి ఎం.పిని అయ్యానని, మీరు కూడా ఒక లక్ష్యాన్ని ఎంచుకొని వాటిని సాధించేందుకు శ్రమించాలన్నారు.. ఇక బాగా చదువుకొని జన్మనిచ్చిన తల్లిదండ్రులు, చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.. ఈ కార్యక్రమంలో కె.వి.ఆర్, టౌన్ మోడల్ కళాశాలల ప్రిన్సిపళ్లు లాలేప్ప, సుంకన్నల తోపాటు లెక్చరర్లు పాల్గొన్నారు..

# వైసిపి హయాంలో చేపట్టిన పనుల్లో డొల్ల

### మంజూరైన నిధులకు, పనులకు కానరాని పొంతన
### ఉద్దానం వాటర్ ప్రాజెక్ట్ పై మాజీ సీఎం జగన్ హడావిడి
### ఇచ్ఛాపురం పర్యటనలో అధికారులతో మంత్రి రామ్మోహన్ సమీక్ష



**శ్రీకాకుళం,జూలై19(పీపుల్స్ మోటివేషన్):**

వైసీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన చాలా పనుల్లో డొల్లతనం సమీక్షల్లో బయటపడుతుందని కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఇరిగేషన్, రూరల్ వాటర్ స్కీమ్, పంచాయతీరాజ్, పథకాల్లో గతంలో మంజూరైన నిధులు పనులకు పొంతన లేదని చెప్పారు. ఉద్దానం వాటర్ ప్రాజెక్ట్ పై మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి హడావిడి చేశారని అన్నారు. 400 గ్రామాలకు మంచి నీరు అందితుందని.. ఇంకా 700 గ్రామాలకు తాగునీరు ఇవ్వాలని తెలిపారు. జిల్లా దశ దిశను మార్చే నదుల అనుసంధానంపై ప్రత్యేక కార్యాచరణలో ముందుకు వెళ్తామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఇచ్ఛాపురంలో శుక్రవారం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి తెలుగుదేశం కంచుకోట ఇచ్ఛాపురం నియోజకవర్గ పర్యటనకు వచ్చారు. సాదరంగా ఆహ్వానం పలికిన కార్యకర్తలు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ స్వేచ్ఛ వతి అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్న అనంతరం ఇచ్ఛాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ బెందాళం అశోక్‌తో కలిసి స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. మున్సిపాలిటీ, మండలంలోని ప్రధాన సమస్యలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. సమస్యలకు శాశ్వత పరిష్కారం వచ్చే విధంగా మేము చర్యలు తీసుకుంటాం. అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కూడా కలిసి సమస్యలను పరిష్కరిస్తాం అని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ దాసరిరాజు , మున్సిపల్ చైర్మన్ ముఖ్య అధికారులు నాయకులు పాల్గొన్నారు. ఇదిలావుంటే మైక్రోసాఫ్ట్‌కు సంబంధించిన 365 యాప్స్ సేవల్లో శుక్రవారం సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో బ్యాంకులు, విమానయాన సంస్థలు, టెలీకాం, మీడియా సహా అనేక రంగాలపై దాని ప్రభావం పడింది. ఆ క్రమంలో లండన్ స్టాక్ ఎక్స్చేంజ్‌లో సేవలు నిలిచిపోయాయి. ఈ సేవలు నిలిచిపోవడంతో కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. మైక్రోసాఫ్ట్ సాంకేతిక సమస్య కారణంగా పౌరవిమాన యాన శాఖకు ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. కొద్దిసేపటి క్రితం విమానయాన శాఖ అధికారులతో మాట్లాడానని వివరించారు. విమానయాన రంగంపై ప్రభావం చూపకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## గ్రూప్-2 పరీక్షలు వాయిదా

**ఆగస్ట్ నుంచి డిసెంబర్‌కు వాయిదా వేస్తూ నిర్ణయం**



**హైదరాబాద్,జూలై19(పీపుల్స్ మోటివేషన్):**

గ్రూప్-2 పరీక్షలను తెలంగాణ సర్కార్ వాయిదా వేసింది. ఆగస్టులో నిర్వహించాల్సిన పరీక్షలను డిసెంబర్‌కు వాయిదా వేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించాలని మొదట నిర్ణయించగా నిరుద్యోగుల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో పరీక్షల తేదీలను మార్చింది. డీఎస్సీ పరీక్షలు జులై 18నుంచి ఆగస్టు 5వరకు ఉండటం వెంటనే గ్రూప్-2పరీక్షలు ఉండడంతో అభ్యర్థుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీంతో పలు ధర్నాల అనంతరం పరీక్షలను డిసెంబర్‌కు వాయిదా వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. డిసెంబర్‌లో నిర్వహించనున్న గ్రూప్-2 రాతపరీక్షల తేదీలను త్వరలోనే వెల్లడించనున్నారు. గ్రూప్-2 వాయిదాతో పాటు పోస్టుల సంఖ్య పెంచాలని గత నెల రోజులుగా నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. కొద్ది రోజుల క్రితం టీజీపీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించి తమ నిరసన వ్యక్తం చేశారు. దీంతో పాటు ఉస్మానియా యూనివర్సిటీ, అశోక్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్‌లో నిరుద్యోగులు పలు రకాలుగా నిరసనలు వ్యక్తం చేశారు. నిరసనలు, ఆందోళనల్లో పాల్గొన్న నిరుద్యోగులపై పోలీసులు ఉక్కుపాదం మోపి లాఠీలు ఝుళిపించారు. ఇటీవలే అశోక్‌నగర్‌లో అర్ధరాత్రి వేళ భారీ నిరసన చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. మొత్తం 783 పోస్టుల భర్తీకి గ్రూప్-2 నోటిఫికేషన్ వెలువడింది. ఈ పోస్టులకు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వాయిదాతో పాటు పోస్టులు కూడా పెంచాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. 2 వేల పోస్టులు అదనంగా పెంచాలని నిరుద్యోగుల డిమాండ్. మరి పోస్టులు పెంచుతారా..? లేదా అనే దానిపై అనుమానం ఉందని నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## రైతు సంక్షేమానికి పాల్పడ్డ ఘనత కెసిఆర్‌దే

**అనేక పథకాలతో వారికి అండగా నిలిచారు**
**ఇప్పడే రైతులు నానా యాతన పడుతున్నారు**
**ఎక్స్ వేదికగా ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు**

**హైదరాబాద్,జూలై19(పీపుల్స్ మోటివేషన్):**



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. రైతును రాజు చేశారు. దండగన్న వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత కేసీఆర్‌దేనని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారు. రెండు దఫాలుగా పంటల రుణమాఫీ చేశారు. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలతో రైతుకు, అతని కుటుంబానికి ఆర్థిక భరోసా నింపారు. కొత్త ప్రాజెక్టులతో పాటు పెండింగ్ ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించారు. 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందించి రైతులకు కరెంట్ కష్టాల నుంచి విముక్తి చేశారు. వీటన్నింటితో పాటు మరిన్ని రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి.. రైతులను రాజులుగా తయారు చేశారు కేసీఆర్. కానీ అదే కాంగ్రెస్ గవర్నమెంట్‌లో రైతులు అరిగోస పడుతున్నారు. లక్ష రూపాయాల వరకు రుణమాఫీ అని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి.. చివరకు లక్ష వరకు రుణాలున్న చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదు. దీంతో రేవంత్ సర్కార్‌పై రైతులు ఆగ్రహంతో ఉన్నారు. రేషన్ కార్డు లేదని చాలా మందికి రుణాలు మాఫీ చేయలేదని సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. కేసీఆర్ హయాంలో సాగుకు స్వర్ణయుగం.. లక్ష కోట్లకు పైగా సంక్షేమం జరిగిందని తెలిపారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతన్నకు నేరుగా లక్షల కోట్ల రూపాయాల ఆర్థిక సాయాన్ని అందించినట్లు పేర్కొన్నారు.రైతుభంధు పథకం కింద 69 లక్షల మంది రైతులకు రూ. 72,972 కోట్లు అందించారు. 11 వేల మంది రైతు కుటుంబాలకు రైతుబీమా కింద రూ. 6,488 కోట్లు అందజేశారు. రెండు దఫాల్లో రూ. 29,144.61 కోట్ల రుణమాఫీ చేశారు. ఇతర రైతు సంక్షేమ పథకాల కింద రూ.11.401 కోట్లు ఖర్చు పెట్టారు. కేవలం ఈ పథకాల ద్వారానే రైతులకు అందిన ఆర్థిక సాయం రూ. 1,20,005 కోట్లు.. దేశ చరిత్రలో ఇది ఆల్ టైం రికార్డ్ అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## విద్యుత్ అధికారులపై స్థానికుల దాడి

**బకాయిలు అడిగనందుకు ఆగ్రహం**

**హైదరాబాద్,జూలై19(పీపుల్స్ మోటివేషన్) :**

హైదరాబాద్ నగర పరిధిలోని మోతీనగర్‌లో విద్యుత్ శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్, మీటర్ రీడర్ పై స్థానికులు దాడి చేశారు. శుక్రవారం మోతీనగర్ లో పెండింగ్ బిల్లులు వసూలు చేసేందుకు లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, మీటర్ రీడర్ వెళ్లారు. పెండింగ్ కరెంట్ బిల్లులు చెల్లించాలని స్థానికులను కోరారు. కరెంట్ బిల్లు చెల్లించకపోతే విద్యుత్ సప్లయ్ నిలిపివేస్తామని చెప్పడం.. లైన్ ఇన్ స్పెక్టర్, మీటర్ కు స్థానికులకు మధ్య వాగ్వాదం జరిగింది. లైన్ ఇన్ స్పెక్టర్ శ్రీకాంత్, మీటర్ రీడర్ సాయిపై స్థానికుడు రాములు, అతని కుమారుడు దాడి చేశారు. ఈ దాడిలో విద్యుత్ అధికారి శ్రీకాంత్ కు తీవ్రగాయాలు అయ్యాయి. చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న విద్యుత్ అధికారులు సనత్ నగర్ పోలీస్ స్టేషన్లలో రాములు, అతని కుమారుడిపై ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# పెద్దవాగుకు భారీ గండి

**వరద ఉధృతికి కొట్టుకుపోయిన పశువులు**
**కొండలు, గుట్టలపై తలదాచుకున్న ప్రలు**
**భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి**
**చర్ల వద్ద తాపేరుకు వరద ఉధృతి**
**అధికారులను అప్రమత్తం చేసిన ప్రభుత్వం**



**భద్రాద్రి కొత్తగూడెం,జూలై19(పీపుల్స్ మోటివేషన్):**

భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండలం గుమ్మడివల్లి సమీపంలో పెద్దవాగు ప్రాజెక్టుకు గురువారం రాత్రి భారీ గండి పడింది. దీంతో నీళ్లన్నీ దిగువకు వెళ్లడంతో ప్రాజెక్టు ఖాళీ అయింది. ప్రాజెక్టు కట్ట తెగి వందల సంఖ్యలో పశువులు కొట్టుకుపోయాయి. వరద ప్రవాహానికి వేల ఎకరాల్లో పంట దెబ్బతింది. పలు గ్రామాల ప్రజలు కొండలు, ఎత్తయిన భవనాల్లో రాత్రంతా తలదాచుకున్నారు. ఏం జరుగుతుందో తెలియక పరుగులు తీశారు. గ్రామాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో సహాయక చర్యలకు వీలు లేకుండా పోయింది. ఎగువ ప్రాంతాల నుంచి వరద చేరడంతో భద్రాచలం వద్ద గోదావరిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. గురువారం 20 అడుగులు వద్ద ఉన్న వరద.. శుక్రవారం ఉదయం 9 గంటల సమయానికి 24.5 అడుగులకు చేరింది. గోదావరికి ఎగువ ప్రాంతంలో ఉన్న పేరూరులో ఉదయం 9 గంటలకు 40.86 అడుగులు నమోదైంది. ఇంద్రావతి, పేరూరు వైపు నుంచి వరద భద్రాచలం గుండా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో భద్రాచలంలో ప్రమాద స్థాయికి వరద చేరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. 43 అడుగులు వరద వస్తే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు. 48 అడుగులకు వస్తే రెండు, 53 అడుగులకు వస్తే మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేయనున్నారు. గోదావరి ప్రాంతంలో వర్షం కురవడంతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న సెక్టోరియల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. గజ ఈతగాళ్లు, పడవలు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపుచర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు వరద ఉధృతి పెరుగుతోంది. ఎగువన ఉన్న చత్తీస్‌గఢ్‌లో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో శుక్రవారం 24 గేట్లు ఎత్తి 59 వేల క్యూసెక్కుల వరద నీటిని దిగువన గోదావరికి విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టుకు ఎగువ నుంచి 60,297 క్యూసెక్కుల ఇన్‌ఎ÷-లో వస్తోంది. ప్రాజెక్టులో క్రమేపీ వరద ఉధృతి పెరుగుతున్నట్లు ప్రాజెక్టు ఏఈ ఉపేందర్ తెలిపారు. మరో పక్క చింతవాగు, పగిడి వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దక్షిణ, ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర అల్పపీడనం గా మారింది. రానున్న 12 గంటల్లో ఇది వాయుగుండంగా మారే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో తెలంగాణలోని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. హైదరాబాద్‌లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది.

# వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం





**గిట్టుబాటు ధరలు కూడా కల్పించని కెసిఆర్**
**రైతులకు రుణామఫీ ఏకకాలంలో చేసిన ఘనత మాదే**
**రాష్ట్రంలో ఆయిల్ పామ్‌కు మంచి అవకాశాలు**
**జిల్లా పర్యటనలో మంత్రులు తుమమల, పొన్నం, శ్రీధర్ బాబు**

**పెద్దపల్లి,జూలై19(పీపుల్స్ మోటివేషన్):**

గత ప్రభుత్వం రైతులకు సబ్సిడీ విత్తనాలు ఇవ్వలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గిట్టుబాటు ధర కూడా కల్పించలేదని మండిపడ్డారు. రైతులు కాలర్ ఎగరేసుకున్న రోజు రావాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పెద్దపల్లిలో పర్యటించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తదితరులు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు ఆర్థికంగా బలపడతారని అన్నారు. భారతదేశంలో అత్యధికంగా ఆయిల్ ఫామ్ సాగు చేసే రాష్ట్రాల్లో తెలుగు రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని వివరించారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. దేశంలోనే మొదటిసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసింది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశంసించారు. రైతు రుణమాఫీ చేయడానికి నాయకత్వం వహించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలిపారు. భారత దేశ చరిత్రలో మే 6 వ తేది 2022 లో ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలో అనంతరం రెడ్డి పంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన రైతుల సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగించారు. ఇది కలనా నిజమా అని రైతులు అనుకుంటున్నారని, గత ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీని నాలుగు, ఐదు విడుతలలో చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీ ఒకసారి తరువాత లక్ష 50 వేలు, తరువాత 2 లక్షల రుణమాఫీ ఒకేసారి జరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ కు ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు ఉన్న అన్ని ఖర్చులూ పొగ లక్షల్లో ఆదాయం వస్తుందని, ఆయిల్ ఫామ్ లో అంతర పంటలు వేసుకోవచ్చని సూచించారు. 2 లక్షల 103 మెట్రిక్ టన్నుల ఆయిల్ మార్కెట్ జరుగుతుంటే బయటి దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామని, రాష్ట్రంలో 2 లక్షల ఎకరాల పైన ఆయిల్ ఫాం పెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, పెద్దపల్లి జిల్లాలో 45 వేల ఎకరాల్లో ఆయిల్ ఫాం పెట్టడానికి ఇక్కడ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరినీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొత్త బస్సులకు పెద్ద ఎత్తున డిమాండ్స్ వస్తున్నాయని, చాలా చోట్ల కొత్త బస్సులు ఏర్పాటు చేస్తున్నామని, రేవంత్ రెడ్డి నాయకత్వంలోమూడు వేలకు పైగా నియామకాలకు ఆదేశాలు జారీ చేశామని, ఇప్పటికే వెయ్యికి పైగా బస్సులు కొనుగోలు చేశామని, మరో 1500 బస్సులు కొనుగోలు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఆర్థిక పరిపుష్టి శక్తి రైతన్న దగ్గరే ఉందని, రైతన్నలకు ఆర్థిక శక్తిగా ఎదగాలని, డిసెంబర్ 3 న గెలిచామని, 7 న మంత్రిగా ప్రమాణం చేశానని, 9న ఆర్టీసిలో మహిళలకు ఉచిత బస్సు అందించామని మంత్రి పొన్నం వివరించారు. ఇప్పటి వరకు 62 కోట్ల మంది మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేశారని, 2100 కోట్లకు పైగా ఆర్టిసికి ప్రభుత్వం చెల్లించిందని, మహాలక్ష్మి పథకంతో ఆర్టిసి నష్టాలు లేకుండా నడుస్తుందని, పెద్దపల్లిలో ఆర్టిసి బస్సు డిపో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గోదావరి ఖని బస్సు స్టాండ్ రూపురేఖలు మారుస్తామని, ఆర్టిసి ఉద్యోగులకు పిఆర్సి ఇచ్చామని, 2013 నాటి పెండింగ్ బాండ్లు చెల్లించామన్నారు. రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. చెప్పిందే చేస్తాము చేసేదే చెబుతామనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మొదటి విడతలో లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేశామని తెలిపారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లు బీఆర్ఎస్ నాయకుల మాటలు ఉన్నాయని విమర్శించారు. రైతు ఆదాయం పెరగడానికి ఆయిల్ ఫామ్ సాగు తోడ్పడుతుందని అన్నారు. రూ.170 కోట్ల వ్యయంతో పెద్దరాత్ పల్లిలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 250 మందికి ప్రత్యక్షంగా 500మందికి పరోక్షంగా ఉపాధి పొందుతారని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మించి టేలండ్ ప్రాంత రైతులకు నీరు అందిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

# కెసిఆర్ హయాంలో ఆర్థిక విధ్వంసం

**ఏడు లక్షల కోట్ల అప్ప నెత్తిన పెట్టిన ఘనుడు**
**అరచాక పాలన సాగించిన కెసిఆర్: పొంగులేటి**

**కరీంనగర్,జూలై19(పీపుల్స్ మోటివేషన్):**

కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అధికారంలో ఉన్న పదేళ్లలో కేంద్రం నుంచి సరైన నిధులు తేలేకపోయారని ఎద్దేవా చేశారు. జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కేసీఆర్ పదేళ్ల పాలనపై ధ్వజమెత్తారు. టీఆర్ఎస్‌ను జాతీయ పార్టీ అని చెప్పి బీఆర్ఎస్ గా పేరు మార్చి పక్క రాష్ట్రాలతో గొడవలు పెట్టుకున్నారన్నారు. ధనిక తెలంగాణను అప్పుల పాలు చేశారని, ఏడు లక్షల కోట్ల అప్పుల్లో రాష్ట్రాన్ని ముంచారన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎన్నో అరాచకాలను కేసీఆర్ పాల్పడ్డారని దుయ్యబట్టారు. ఫోన్ ట్యాపింగ్ తో పాటు ఇరిగేషన్, విద్యుత్ సంస్థల్లో కేసీఆర్ అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. బీఆర్ఎస్ చేసిన తప్పులకు వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. బీఆర్ఎస్ త్వరలోనే పేకమేడ లాగా కూలిపోతుందన్నారు. రైతుబంధు నిధులను రుణమాఫీ కోసం వాడామని బీఆర్ఎస్ నేతలు చెప్పడం హాస్యాస్పదమన్నారు. రైతు భరోసా రైతులకు ఇచ్చి తీరుతామని చెప్పారు. ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. కేసీఆర్ లాగా రుణమాఫీకి పదేళ్ల సమయం తీసుకోలేదని.. అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే రుణమాఫీ చేశామని తెలిపారు. వాస్తవాలను బిఆర్ఎస్ నేతలు ఇంకా ఒప్పుకోవడం లేదని, కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకుల మాదిరి గొప్పలకు వెళ్లడం లేదని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ చేసిన తప్పులకు శిక్ష తప్పదని హెచ్చరించారు. తాము గులాబీ పార్టీ లాగా గొప్పలకు వెళ్లడం లేదని స్పష్టం చేశారు. ధనిక తెలంగాణను గత సర్కార్ అప్పుల పాలు చేసిందని మండిపడ్డారు. రూ. 7 లక్షల కోట్ల అప్పు చేసి పోయారని ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాప్, ఇరిగేషన్, కరెంట్‌తో అరాచకాలు చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ మార్గదర్శకాలపై ప్రతిపక్షాలు చేసే విమర్శలు నమ్మొద్దని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రైతులను ఆందోళనకు గురిచేసేలా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కుటుంబ నిర్ధారణకు మాత్రమే రేషన్ కార్డు ప్రమాణికమని తెలిపారు. రేషన్ కార్డు లేకున్నా రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రేషన్ కార్డు పేరుతో ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దని అన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఆరోగ్య శ్రీ, రేషన్ కార్డులు వేర్వేరుగా ఇస్తామని తెలిపారు. ఒకదానితో ఒకటి లింక్ పెట్టబోమని అన్నారు. కొత్త రేషన్ కార్డులకు మార్గదర్శకాలు ఆలోచిస్తున్నామని వివరించారు. మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏం చేయాలో అర్థం కావడం లేదని అన్నారు. తాము రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేస్తున్నామని ప్రకటించారు.కేసీఆర్ చేసింది పదేళల్లో 25 వేల కోట్ల రుణమాఫీ మాత్రమేనని అన్నారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శనివారం । జులై । 20 । 2024





## ఇంకెన్నాళ్లు..బాధను దిగమింగి నవ్వుతూ పోరాడాలి?

హార్దిక్ పాండ్య! అతనికి టైమ్ ఏ మాత్రం కలిసిరావట్లేదు. ఒక్కసారిగా కెరీర్, వ్యక్తిగత జీవితంలో కష్టాలు చుట్టుముట్టాయి. తానే భవిష్యత్ భారత్ కెప్టెన్ అని మొన్నటివరకు చెప్పిన బీసీసీఐ ఇప్పుడు రోహిత్‌కు కొత్త వారసుడిని ప్రకటించింది. అంతేకాదు, హార్దిక్‌ను కనీసం వైస్‌కెప్టెన్‌గా కూడా ఎంపికచేయలేదు. మరోవైపు తన భార్య నటాషాతో విడిపోవాల్సి వచ్చింది. టీ20 వరల్డ్ కప్ విజయంతో తిరిగి తన లైఫ్ మళ్లీ చక్కపడుతుందని అనుకున్న సమయంలో హార్దిక్‌కు వరుసగా ఇలా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. హార్దిక్ కష్టాలు ఇప్పట్లో తీరేలా కనిపించట్లేదు. దీంతో హార్దిక్ ధైర్యంగా ఉండాలని నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. అయితే ఇప్పుడే కాదు, గత కొన్ని నెలలుగా హార్దిక్ పాండ్యనే హాట్ టాపిక్‌గా మారాడు. మీడియా, సోషల్ మీడియాలో అతని గురించే చర్చ సాగింది. వన్డే వరల్డ్ కప్-2023లో గాయపడటంతో సాఫీగ సాగే అతని జీవితం మలుపు తిరిగింది. ఈ స్టార్ ఆల్‌రౌండర్ టీమిండియాకు దూరమయ్యాడు. ఆ తర్వాత శస్త్రచికిత్స చేసుకోవడంతో తిరిగి పోటీ క్రికెట్ ఆడటానికి నెలలు పాటు వేచి ఉన్నాడు. ఎట్టకేలకు తిరిగి ఫిట్‌నెస్ సాధించుకున్నాడు. మరోవైపు గుజరాత్ టైటాన్స్‌ను రెండు సార్లు ఫైనల్‌కు చేర్చి, ఓ సారి ఛాంపియన్‌గా జట్టును నిలిపిన హార్దిక్ పాండ్య గుజరాత్ ఫ్రాంచైజీని వీడాడు. తిరిగి ముంబై ఇండియన్స్ గూటికి చేరాడు. అంతేగాక రోహిత్ శర్మ స్థానంలో ముంబై జట్టు పగ్గాలు అందుకున్నాడు. ఇది పూర్తిగా క్రికెట్‌కు సంబంధించిన విషయమైనప్పటికీ రోహిత్, ముంబై అభిమానులు హార్దిక్‌ను దారుణంగా మైదానంలో, బయటా అవమానించారు. ఇదిలా జరుగుతుండగా తన వ్యక్తిగత జీవితంతో ప్రకంపనలు మొదలయ్యాయి. అయినప్పటికీ ప్రేక్షకుల హేళనలు, అవమానాలు తట్టుకుంటూ మైదానంలో నవ్వుతూ ముందుకు సాగాడు. ముంబై జట్టులో సహచరుల నుంచి ఆశించినంత సహకారం లభించకపోయినా మౌనంగా ఉండిపోయాడు. టీ20 వరల్డ్ కప్‌లో తిరిగి టీమిండియా జెర్సీ ధరించాడు. తానంత విలువైన ఆటగాడు ప్రపంచ వేదికపై నిరూపించాడు. బౌలింగ్, బ్యాటింగ్‌తో భారత జట్టును ఎన్నో మ్యాచ్‌ల్లో గెలిపించాడు. 13 ఏళ్ల ప్రపంచకప్ నిరీక్షణకు తెరదించడంలో హార్దిక్ కీలకపాత్ర పోషించాడు. మొత్తంగా విమర్శించిన వాళ్లతోనే జైకొట్టించుకున్నాడు. ఈ క్రమంలో ఫైనల్‌లో విజయానంతరం హార్దిక్ భావోద్వేగానికి గురయ్యాడు. కన్నీళ్లతో తన బాధను వెల్లగక్కాడు. మరోవైపు రోహిత్ శర్మ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించడంతో హార్దిక్ పూర్తిస్థాయిలో పొట్టి ఫార్మాట్‌లో టీమిండియా బాధ్యతలు అందుకుంటాడని భావించారంతా. కానీ బీసీసీఐ షాక్ ఇచ్చింది. నయా కోచ్ గంభీర్, సెలక్టర్లు, రోహిత్ శర్మ లేదా జట్టులోని సభ్యుల ఆటగాళ్ల నిర్ణయమో తెలియదు కానీ.. హార్దిక్‌పై వేటు వేశారు. సూర్యకుమార్ యాదవ్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేశారు. దీంతో హార్దిక్ మరోసారి బాధను దిగమింగుతూ మళ్లీ నవ్వుతూ పోరాడాల్సిన సమయం వచ్చిందని స్టార్ ఆల్‌రౌండర్‌కు మద్దతుగా నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు.



## పాత కోహ్లీని కాదు.. భయపడకండి

**బీసీసీఐతో విరాట్**

విరాట్ కోహ్లీ, గౌతమ్ గంభీర్.. భారత క్రికెట్‌లో స్టార్ ప్లేయర్లుగా చరిత్రకెక్కారు. లెక్కలేని రికార్డులు సాధించారు. 2011 వన్డే ప్రపంచకప్ విజేత జట్టులో సభ్యులుగా ఉన్నారు. దూకుడుగా ప్రత్యర్థిపై మీదకు దూసుకెళ్లే ఈ ఇద్దరూ ఢిల్లీకి చెందినవాళ్లే. 2006లో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో కోహ్లీ అరంగేట్రం చేసినప్పుడు గంభీర్ ఢిల్లీ యూనిట్‌లోనే ఉన్నాడు. కోహ్లీ-గంభీర్ ఆదిలో మంచి మిత్రులుగా ఉన్నారు. 2009లో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో తనకి వచ్చిన ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గంభీర్.. కోహ్లీకి అందించాడు. 224 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంలో కోహ్లీ పాత్ర కీలకమని, తొలి సెంచరీ చేసిన యువ విరాట్‌కు గంభీర్ తన అవార్డు ఇచ్చాడు. మరోవైపు గంభీర్ కోహ్లీ కెప్టెన్సీలోనే తన టెస్టు కెరీర్ ముగింపు పలికాడు. అయితే ఎన్నో ఏళ్లు కలిసి క్రికెట్ ఆడిన వీరిద్దరి మధ్య గొడవల ట్రాక్ రికార్డు కూడా గొప్పగానే ఉండటం గమనార్హం. ఐపీఎల్‌లో కోహ్లీ-గంభీర్ గొడవ పడిన సందర్భాలు చాలా ఉన్నాయి. 2013, 2015లో వీరిద్దరు తీవ్ర వాగ్వాదం చేసుకున్నారు. ఇక 2023లో కోహ్లీ-గంభీర్ గొడవను క్రికెట్ అభిమానులు సులువుగా మరిచిపోలేరు. లక్నో మెంటార్‌గా ఉన్న గంభీర్- ఆర్సీబీ బ్యాటర్ కోహ్లీ మ్యాచ్ అనంతరం ఒకరిపైనొకరు దూసుకెళ్లారు. కాగా, ఇంతటి రచ్చ అనంతరం విరాట్ కోహ్లీ, గౌతమ్ గంభీర్ తిరిగి కలిసి పనిచేయనున్నారు. రాహుల్ ద్రవిడ్ స్థానంలో గంభీర్ టీమిండియా కోచ్‌గా ఎంపికైన విషయం తెలిసిందే. శ్రీలంక పర్యటనతో గంభీర్ కోచ్ బాధ్యతలు మొదలుపెట్టనున్నాడు. అయితే లంకతో వన్డే సిరీస్‌లో కోహ్లీ కూడా ఆడనున్నాడు. వీరిద్దరు తిరిగి భారత్ తరఫున ఒకటిగా పోరాడనున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య మళ్లీ గొడవలు ఏమైనా జరుగుతాయేమో అని అభిమానులతో సహా బీసీసీఐ పెద్దలు ఆందోళన చెందుతున్నారు. అయితే అలాంటి భయాలు, ఆందోళనలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని, గతంలో గంభీర్‌తో జరిగిన గొడవలను మరిచిపోయానని బీసీసీఐకి విరాట్ కోహ్లీ వివరణ ఇచ్చాడు. భారత జట్టు ప్రయోజనం కోసం ఇద్దరం కలిసి పనిచేస్తామని, అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి ట్రై చేస్తామని కోహ్లీ చెప్పాడు. గంభీర్‌తో ఎలాంటి విభేదాలు ఉండవని బీసీసీఐ పెద్దలకు కోహ్లీ హామీ ఇచ్చాడు.



## ఓ ఇంటివాడైన క్రికెటర్ దీపక్ హుడా

టీమిండియా క్రికెటర్ దీపక్ హుడా ఈనెల 15న ఓ ఇంటివాడయ్యాడు. దాదాపు నాలుగు రోజుల తర్వాత శుక్రవారం (19-07-2024) తన పెళ్లి ఫొటోలను ఇన్‌స్టాగామ్‌లో షేర్ చేశాడు. బంధుమిత్రులు, శ్రేయోభిలాషుల మధ్యలో వివాహం జరిగినట్లుగా పేర్కొన్నాడు. కానీ తన భార్య పేరును మాత్రం బయటపెట్టలేదు. ఫొటోల్లో మాత్రం కొత్త జంట సంతోషంగా కనిపించారు. రెడ్ కలర్ డ్రస్‌లో నవదంపతులిద్దరూ మెరిసిపోయారు. హిందూ సంప్రదాయం ప్రకారం ఇద్దరి వివాహం జరిగింది. 29 ఏళ్ల దీపక్ హుడా హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన వాడు. ప్రేమికురాలిని వివాహం చేసుకునేందుకు దాదాపు తొమ్మిదేళ్లు నిరీక్షించాడు. తొమ్మిదేళ్ల నిరీక్షణ తర్వాత తమ కల నెరవేరిందని దీపక్ పేర్కొన్నాడు. కుటుంబ సభ్యులు, స్నేహితుల ఆశీర్వాదాలతో మా హృదయాలు నిండిపోయాయని హుడా వెల్లడించాడు. ఇక దీపక్ హుడా.. భారత్ తరఫున 21 టీ20లు, 10 వన్డేలు ఆడాడు. ఐపీఎల్‌లో ఎల్ఎస్‌జీలో ఆల్‌రౌండర్‌గా ఉన్నాడు. మొత్తానికి జూలై 15న ప్రేమ వివాహంతో ఓ ఇంటివాడయ్యాడు. హిమాచల్ అమ్మాయిను తన ఇంటిలోకి ఆహ్వానిస్తున్నానని తెలిపాడు.



## సూర్యకే ఓటేసిన ప్లేయర్స్!

రోహిత్ శర్మ టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలకడంతో వైస్ కెప్టెన్ అయిన హార్దిక్ పాండ్యా జట్టు పగ్గాలు అందుకోవడం ఖాయం అని అందరూ అనుకున్నారు. కానీ రోహిత్ స్థానంలో టీ20 సారథిగా సూర్యకుమార్ యాదవ్ ఎంపికయ్యాడు. దాంతో ప్రతి ఒక్కరు షాక్ అయ్యారు. అయితే ఇద్దరిలో ఎవరిని ఎంపిక చేయాలనే విషయంపై బీసీసీఐ సెలెక్టర్లు, టీమ్ మేనేజ్‌మెంట్ చాలా కసరత్తులు చేసిందట. రెండు రోజుల పాటు గంటలతరబడి సుదీర్ఘ చర్చలు అనంతరం నిర్ణయం తీసుకున్నారట. ప్లేయర్స్ అభిప్రాయం కూడా తీసుకున్నారట. భారత్ మరో వారం రోజుల్లో శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. జట్ల ఎంపిక కోసం బీసీసీఐ సుదీర్ఘంగా చర్చలు జరిపిందట. ముఖ్యంగా టీ20 ఫార్మాట్‌కు కెప్టెన్ విషయంలో. ప్లేయర్లలో ఎక్కువ మంది సూర్యకుమార్ యాదవ్ వైపే మొగ్గు చూపారని వార్తలు వస్తున్నాయి. 'శ్రీలంక పర్యటన కోసం జట్లను ప్రకటించేందుకు బీసీసీఐ తీవ్ర కసరత్తులు చేసింది. ఆటగాళ్ల అభిప్రాయాలు కూడా తీసుకుంది. ఎక్కువమంది హార్దిక్ పాండ్యా కంటే సూర్య సారథ్యంలో ఆడేందుకు ఆసక్తి చూపారు. రెండు రోజుల పాటు గంటలతరబడి సెలక్షన్ కమిటీ చర్చించింది. వాడీవేడిగా చర్చ జరిగింది. కొన్ని విషయాలపై విభిన్న అభిప్రాయాలూ వెలుబడ్డాయి. మేనేజ్‌మెంట్ ఆటగాళ్ల వైపే మొగ్గు చూపింది' అని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. 'గాయాలు కూడా హార్దిక్ పాండ్యా నియామకంపై ప్రభావం చూపాయి. సూర్య సహచరులతో నడుచుకునే తీరు బీసీసీఐ సెలక్టర్లను ఆకర్షించింది. దక్షిణాఫ్రికా పర్యటనలో సూర్య సారథిగా ఉండగా.. ఇషాన్ కిషన్ టోర్నీ మధ్యలోనే స్వదేశం వచ్చేశాడు. అతడిని ఆపేందుకు సూర్య చాలా ప్రయత్నాలు చేశాడు. ప్లేయర్లతో మాట్లాడే విషయంలో హార్దిక్ కంటే సూర్య చాలా బెటర్. రోహిత్ శర్మ మాదిరే అతడు ఆటగాళ్లకు స్వేచ్ఛ ఇస్తాడు. ఇవన్నీ పరిగలోకి తీసుకున్న మేనేజ్‌మెంట్ సూర్యనే ఎంపిక చేసింది' అని క్రికెట్ వర్గాలు తెలిపాయి.



## నితీశ్ రెడ్డికి బీసీసీఐ బంపరాఫర్

శ్రీలంక పర్యటనకు భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. ఊహించనట్లుగానే నయా కోచ్ గౌతమ్ గంభీర్ మార్క్ జట్టుపై స్పష్టంగా కనిపించింది. అజిత్ అగార్కర్ నేతృత్వంలో సెలక్షన్ కమిటీ సీనియర్ల ఆటగాళ్లను కొనసాగిస్తూ యువకులకు అవకాశం ఇచ్చింది. జులై 27 నుంచి ప్రారంభంకానున్న మూడు టీ20ల సిరీస్‌కు సూర్యకుమార్ యాదవ్‌ను కెప్టెన్‌గా నియమించింది. జట్టులో కొనసాగుతున్నప్పటికీ హార్దిక్ పాండ్యకు సారథి బాధ్యతలు అందివ్వలేదు. వైస్ కెప్టెన్‌గానూ ఎంపికకాలేదు. ఇటీవల జింబాబ్వే పర్యటనను విజయవంతంగా ముగించిన శుభ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేయడం గమనార్హం. ఇక ఆగష్టు 2 నుంచి మొదలయ్యే మూడు వన్డేల సిరీస్‌కు రోహిత్ శర్మ సారథ్యంతో జట్టును బీసీసీఐ ప్రకటించింది. వన్డే సిరీస్‌కు సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్య ఇద్దరూ జట్టులో లేరు. అయితే వారిద్దరిని విశ్రాంతి కోసమే పక్కనపెట్టలేదని సమాచారం. టీ20ల్లో చెలరేగే సూర్యకు వన్డే ఫార్మాట్‌లో పేలవమైన రికార్డు ఉంది. 37 వన్డేలు ఆడిన సూర్య 25 సగటుతో 773 పరుగులే చేశాడు. గత వన్డే వరల్డ్ కప్‌లో అతని ప్రదర్శనపై పెద్దఎత్తున విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. మరోవైపు హార్దిక్ టీ20ల్లో పునరాగమనం చేసినప్పటికీ వన్డే ఫార్మాట్‌కు తగ్గట్లుగా ఫిట్‌గా లేదని తెలుస్తోంది. పది ఓవర్ల పాటు బౌలింగ్ చేసి, బ్యాటింగ్ చేసేలా సన్నద్ధమైన తర్వాతే హార్దిక్ పరిగణించాలని బీసీసీఐ చూస్తోంది. హార్దిక్ దేశవాళీ క్రికెట్‌లో తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవాల్సి ఉంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలోనే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఈ నేపథ్యంలో హార్దిక్, సూర్యను వన్డే జట్టు నుంచి తప్పించారని తెలుస్తోంది. వాళ్ల స్థానంలో ఇతరులకు అవకాశం ఇవ్వాలని బీసీసీఐ భావిస్తోంది. ఇక టీ20లకు రిటైర్మెంట్ ఇచ్చిన రవీంద్ర జడేజాను వన్డేలకు కూడా పక్కనపెట్టింది. స్పిన్ ఆల్‌రౌండర్లగా అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్‌ను మరింత రాటుదేల్చాలని యోచిస్తోంది. అయితే బీసీసీఐ పేస్ ఆల్‌రౌండర్ కోసం ప్రత్యేక దృష్టిసారించింది. హార్దిక్‌కు ప్రత్యామ్నాయ ఆల్‌రౌండర్‌ను అతిత్వరగా సిద్ధం చేయాలని చూస్తోంది. ఈ క్రమంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆల్‌రౌండర్, తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డిని బీసీసీఐ ఆల్‌రౌండర్‌గా పరిగణిస్తున్నట్లు సమాచారం. ఇటీవల జరిగిన నితీశ్ జింబాబ్వే పర్యటనకు తొలుత ఎంపికయ్యాడు. కానీ గాయం కారణంగా జట్టు నుంచి తప్పుకున్నాడు. అతను పూర్తిగా కోలుకున్న తర్వాత టీమిండియాలో వీలైనంత వేగంగా తీసుకురావాలని బీసీసీఐ భావిస్తోంది.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

## నితిన్ రాబిన్ హుడ్‌లో రాజేంద్రప్రసాద్




టాలీవుడ్ యాక్టర్ నితిన్ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి రాబిన్‌హుడ్. వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. లేడీ బాస్ శ్రీలీల స్టైలిష్ అవతార్‌లో హ్యాండ్ బ్యాగ్ వేసుకుని విమానంలో నుంచి దిగుతున్న స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో నటకిరిటీ రాజేందప్రసాద్ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా నటకిరీటికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఆయన లుక్ షేర్ చేశారు. ఇందులో ఏజెంట్ జాన్ స్నోగా కనిపించబోతున్నట్టు తెలియజేస్తూ రిలీజ్ చేసిన స్టైలిష్ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే డబ్బు చాలా చెడ్డది.. రూపాయి రూపాయి నువ్వేం చేస్తావే అంటే అన్నదమ్ములు, అక్కాచె÷-లలెళ్ల మధ్య చిచ్చు పెడతానంటది. అన్నట్టే చేసింది.. దేశమంత కుటుంబం నాది. ఆస్తులునోళ్లంతా నా అన్నదమ్ముళ్లు. ఆభరణాలు వేసుకునోళ్లంతా నా అక్కాచెలలెళ్లు. అవసరం కొద్దీ వాళ్ల జేబుల్లో చేతులు పెడితే ఫ్యామిలీ మెంబర్ అని కూడా చూడకుండా నా మీద కేసులు పెడుతున్నారు.. అంటూ గ్లింప్స్ వీడియోలో నితిన్ చెప్పే డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ మూవీలో నితిన్ దొంగగా సరికొత్త అవతారంలో కనిపించబోతుండగా వెన్నెల కిశోర్ కీ రోల్‌లో నటిస్తున్నారు. ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యేర్నేని, రవి శంకర్ నిర్మిస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

## నాని, శ్రీకాంత్ ఓదెల కాంబో

### హీరోయిన్ జాన్వీ కపూర్ అంటూ వార్తలు

'దసరా' సినిమా కాంబోలో మరో సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. నాని, శ్రీకాంత్ ఓదెల కలిసి మరో సినిమా చేయబోతున్నారు. ఇందులో కథానాయికగా జాన్వీ కపూర్‌ని ఎంచుకొన్నట్టు వార్తలొస్తున్నాయి. చిత్రబృందం అధికారికంగా ఈ విషయంపై ఇంకా స్పందించకపోయినా జాన్వీ ఎంట్రీ దాదాపు ఖాయమేనని తెలుస్తోంది. జాన్వీకి మంచి క్రేజ్ ఉంది. తెలుగులో రెండు భారీ చిత్రాల్లో అవకాశం అందుకుంది. అయితే ఇప్పటికీ ఏదీ ప్రేక్షకుల ముందుకు రాలేదు.ప్రస్తుతం 'దేవర' షూటింగ్ తుది దశలో ఉంది. రామ్ చరణ్-బుచ్చిబాబు కాంబోలో రూపుదిద్దుకొంటున్న సినిమాలోనూ ఆమె కథానాయిక. 'పుష్ప 2'లో ఐటెమ్ సాంగ్ కోసం జాన్వీ పేరు తెరపైకి వచ్చింది. అయితే ఇప్పుడు నాని అభిమానులు మరో చర్చ లేవనెత్తారు. నాని పక్కన జాన్వీ ఏమిటన్నది నేచురల్‌స్టార్ ఫ్యాన్స్ ప్రశ్న. 'నాని అన్నా.. నీకు జాన్వీ సెట్ కాదు..' అంటూ కొంతమంది ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా సలహాలు ఇస్తున్నారు. జాన్వీ అక్కలా ఉంటుందని కొంతమంది సెటైర్లు విసురుతున్నారు. 'దసరాలో కీర్తి సురేష్‌తో నీ జోడీ బాగుంది కదా, తననే తీసుకోండి' అంటున్నారు. 'హాయ్ నాన్న'లో మృణాల్ విషయంలో తప్పు చేశాడన్నది నాని అభిమానుల వాదన. ఆ సినిమాలో మృణాల్‌తో నాని కెమిస్ట్రీ మిస్ మ్యాచ్ అయ్యిందని, నాని పక్కన మృణాల్ వయసు ముదిరిన పిల్లలా కనిపించిందన్న కామెంట్లు వినిపించాయి. జాన్వీ విషయంలోనూ అదే జరుగుతుందన్నది అభిమానులు బెంగపడుతున్నారు. మరి నాని నిర్ణయం ఎలా ఉంటుందో చూడాలి.





## డార్లింగ్ కోసం ప్రియదర్శి పాట్లు



ఓవైపు హాస్య నటుడిగా సినీప్రియుల్ని నవ్విస్తూనే.. 'మల్లేశం', 'బలగం' వంటి విజయవంతమైన సినిమాలతో హీరోగానూ సత్తా చాటారు ప్రియదర్శి. ఇప్పుడాయన.. నభా నటేశ్‌కు జోడీగా నటించిన చిత్రమే డార్లింగ్. అశ్విన్ రామ్ తెరకెక్కించిన ఈ సినిమా విడుదలకు ముందే పాటలు, టీజర్, ట్రైలర్లతో అందరి దృష్టినీ ఆకర్షించింది. రాఘవ (ప్రియదర్శి) ఓ ట్రావెల్ ఏజెన్సీలో ఏజెంట్. అందమైన అమ్మాయిని పెళ్లి చేసుకుని.. ఆమెతో కలిసి పారిస్‌కు హనీమూన్‌కు వెళ్లాలన్నది తన చిరకాల కోరిక. ఈ క్రమంలో తండ్రి (మురళీధర్ గౌడ్) చూసిన సైకాలజిస్ట్ నందిని (అనన్య నాగళ్ల)తో కలిసి ఏడడుగులు వేయడానికి సిద్ధపడతాడు. కానీ, ఆమె ఆఖరి నిమిషంలో ప్రేమించిన వాడితో వెళ్లిపోవడంతో.. ఆ పెళ్లి పీటలపైనే ఆగిపోతుంది. దీంతో జీవితంపై విరక్తి చెందిన రాఘవ ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధపడతాడు. సరిగ్గా అప్పుడే ఆనంది (నభా నటేష్) అతని జీవితంలోకి ప్రవేశిస్తుంది. ఆమె పరిచయమైన కొద్ది గంటల్లోనే రాఘవ ప్రపోజ్ చేయడం.. ఆ వెంటనే పెళ్లి చేసుకోవడం చకచకా జరిగిపోతాయి. కాకపోతే తొలి రాత్రి రోజే ఆనంది చేతిలో చావు దెబ్బలు తింటాడు రాఘవ. దానికి ఆమె మల్టిపుల్ స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్‌తో బాధ పడుతుండటమే కారణం. మరి దీనివల్ల రాఘవ ఎన్ని తిప్పలు పడ్డాడు. ఆనందిలో ఉన్న ఐదు పర్సనాలిటీస్ ఏంటి? అన్నది తెరపై చూసి తెలుసుకోవాలి. మల్టిపుల్ స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్ నేపథ్యంలో ఇప్పటి వరకు వచ్చిన సినిమాల్లో ఆ పాయింట్‌ను సీరియస్‌గా చూపిస్తే.. దీంట్లో మాత్రం దాన్ని వినోదాత్మకంగా చూపించే ప్రయత్నం చేశారు. భార్యతో కలిసి పారిస్‌కు హనీమూన్‌కు వెళ్లాలని కలలు కనే కుర్రాడి జీవితంలోకి అపరిచితురాల్లాంటి అమ్మాయి భార్యగా వస్తే ఏమైందనేది క్లుప్తంగా ఈ చిత్ర కథాంశం. ఆరంభంలో కథను తాను అనుకున్నట్లుగా పూర్తిగా వినోదభరితంగా చూపించడంలో పైచేయి సాధించినా.. ద్వితీయార్ధానికి వచ్చేసరికి కథను భావోద్వేగభరితంగా నడిపించాలో.. వినోదాత్మకంగా చూపించాలో అర్థం కాక దర్శకుడు తడబడినట్లు అనిపిస్తుంది. దీనికి తోడు కథానాయిక పాత్రలోని సంఘర్షణను ప్రభావవంతం గా తెరపైకి తీసుకురాలేకపోవడం.. ఆమెకున్న సమస్యను పోగొట్టడానికి హీరో చేసే ప్రయత్నాలు సిల్లీగా మరీ సినిమాటిక్‌గా ఉండటం చిత్ర ఫలితాన్ని దెబ్బతీశాయి. ఈ సినిమా రాఘవ కోణం నుంచి వినోదాత్మకంగా ప్రారంభమైనా చివరికి అది కొనసాగలేదు. రాఘవ పాత్రలో ప్రియదర్శి చక్కగా ఒదిగిపోయారు. తనదైన కామెడీ టైమింగ్‌తో ఆద్యంతం నవ్వించే ప్రయత్నం చేశారు. దీంట్లో నభా నటేష్ ఐదు భిన్నమైన కోణాలున్న పాత్రలో కనిపించింది. ఆ పాత్రల్లోని వేరియేషన్స్‌ను తనదైన నటనతో చక్కగా చూపించింది. ఆమెకు.. దర్శికి మధ్య వచ్చే ఫన్నీ సీన్స్ బాగానే వర్కవుటయ్యాయి. కానీ, తన పాత్రకు సంబంధించిన డబ్బింగ్ అంతగా కుదర్లేదనిపిస్తురది. అనన్య నాగళ్ల, మురళీధర్ గౌడ్ తదితరుల పాత్రలు పరిధి మేరకు ఉంటాయి. సుహాస్, బ్రహ్మానందం, నిహారిక కొణిదెల తదితరులు అతిథి పాత్రల్లో తళుక్కుమన్నారు.

## ప్రభాస్‌తో అను రాఘవపూడి జత

### ఫౌజీని తెరకెకకించే యత్నాలు



టాలీవుడ్‌లో ప్రస్తుతం బిజీగా ఉన్న హీరో అంటే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అని చెప్పక తప్పదు. ఏడాదికి రెండు సినిమాలను విడుదల చేస్తున్నాడు ఈ స్టార్ హీరో. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో సలార్ 2తో పాటు కల్కి పార్ట్, రాజా సాబ్, స్పిరిట్ చిత్రాలు ఉన్నాయి. ఈ సినిమాలు షూటింగ్ కంప్లీట్ చేయడానికి కనీసం ఇంకో సంవత్సరం అయిన పడుతుంది. అయితే ఈ సినిమాలతో పాటు ప్రభాస్ మరో టాలీవుడ్ దర్శకుడికి ఒకే చెప్పిన విషయం తెలిసిందే, పడి పడి లేచే మనసు, సీతారామం, అందాల రాక్షసి చిత్రాల ఫేమ్ హను రాఘవపూడితో 'ఫౌజీ' అనే మూవీ ఒకే చేశాడు ప్రభాస్. ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉండగా.. ఈ సినిమా అక్టోబర్ చివరి వారంలో లేదా, నవంబర్‌లో షూటింగ్ మొదలు పెట్టనున్నట్లు తెలుస్తుంది. యానిమల్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రభాస్ కాంబోలో వస్తున్న చిత్రం 'స్పిరిట్'. ఈ సినిమాను మొదట 2024 చివరిలో షూటింగ్ ప్రారభించనున్నట్లు చిత్ర దర్శకుడు ప్రకటించాడు. అయితే 'స్పిరిట్' ప్రీ ప్రొడక్షన్ పనులకు మరింత సమయం పడుతుందని తెలుస్తుంది. దీంతో ఈ ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుండడంతో ఆ స్థానంలో ఫౌజీ' సెట్స్‌పైకి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ప్రతిష్టాత్మక మైత్రీమూవీమేకర్స్ నిర్మించనున్న ఈ సినిమాకు 'ఫౌజీ' అనే టైటిల్ అనుకుంటునట్టు తెలుస్తున్నది. ఫౌజీ అంటే సైనికుడు అని అర్థం. ఈ సినిమాలో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారట. అందుకే ఈ టైటిల్ బావుంటుందని బృందం భావిస్తున్నది. స్వాతంత్యానికి పూర్వం జరిగే కథతో దర్శకుడు అను రాఘవపూడి ఈ సినిమాను తెరకెక్కించనున్నారట. బ్రిటీష్‌వారి సైనికుడిగా ఇందులో ప్రభాస్ కనిపించనున్నారట. ఇందులో కథానాయికగా మృణాళ్‌ఠాకూర్ ఖరారైనట్టు వార్తలు వస్తున్నాయి. విశాల్ చంద్రశేఖర్ ఈ సినిమాకు బాణీలు సమకూరుస్తున్నారు.

## టి-సిరీస్ కో ప్రొడ్యూసర్ క్రిషన్ కుమార్ కుమార్తె తీశా మృతి



ప్రముఖ బాలీవుడ్ నిర్మాణ సంస్థ టి-సిరీస్ కో ప్రొడ్యూసర్ క్రిషన్ కుమార్ కుమార్తె తీశా(20) మరణించారు. ఆమె కొంతకాలంగా దీర్ఘకాల అనారోగ్య సమస్యలతో గురువారం చనిపోయినట్లు సమాచారం. సెప్టెంబర్ 2003లో జన్మించిన తీశా చాలా చిన్న వయస్సులోనే చనిపోవడంతో క్రిషన్ కుమార్ ఫ్యామిలీలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది.అయితే తీశా గత కొంతకాలంగా జర్మనీలో క్యాన్సర్ చికిత్స పొందుతున్నట్లు సమాచారం. తీషా ఫ్యామిలీ ఆమెకు సాధ్యమైనంత ఉత్తమమైన చికిత్సను అందించినప్పటికీ చనిపోవడంతో బాలీవుడ్ లో విషాదం నెలకొంది. అయితే తిషా క్యాన్సర్‌తో బాధపడుతున్నట్లు అనేక రోపోర్ట్స్ వెల్లడించినప్పటికీ. ఈ విషయాన్ని క్రిషన్ కుమార్ కుటుంబ సభ్యులు ఇంకా అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. టి సిరీస్ నిర్వహించే కార్యక్రమాలకు తిషా తన తండ్రి క్రిషన్‌తో పాటు వెళ్లేది. గతేడాది నవంబర్ లో రణబీర్ కపూర్ యానిమల్ మూవీ ప్రీమియర్ తర్వాత తీశా బయట ఎక్కడ కనిపించలేదు. క్రిషన్ కుమార్ ఒకప్పటి ఫేమాస్ నటుడు, బేవఫా సనమ్ (1995) అనే మూవీతో మంచి పేరు తెచ్చుకున్నారు. అతను సిరీస్ యొక్క దివంగత వ్యవస్థాపకుడు గుల్షన్ కుమార్ యొక్క తమ్ముడు.

## రాజ్‌తరుణ్ కొత్త సినిమా పురుషోత్తముడు




ఒక వైపు లావణ్య వివాదం నడుస్తుంటే.. మరోవైపు తన సినిమాలను టాలీవుడ్ యువ నటుడు రాజ్ తరుణ్ చకచకా పూర్తి చేస్తున్నాడు. ఇప్పటికే భలే ఉన్నాడే సినిమాతో బిజీగా ఉన్న ఈ కుర్ర హీరో మరో సినిమాను విడుదలకు రెడీ చేశాడు. రాజ్‌తరుణ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'పురుషోత్తముడు'. ఈ సినిమాకు రామ్ భీమన దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీదేవి ప్రొడక్షన్స్ బ్యానర్ పై రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా జూలై 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఒక గ్రామం కోసం.. అందులో ఉన్న ప్రజల కోసం డబ్బున్న ఒక కుర్రాడు.. తన అంతస్తును, హోదాను పక్కనపెట్టి ఏం చేశాడు అనేది ఈ సినిమా స్టోరీ అని తెలుస్తుంది. చూస్తుంటే మహేశ్ బాబు శ్రీమంతుడు వైబ్‌లు వస్తున్న కొత్తగా ఉంది. ఇక విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా టీజర్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఈ చిత్రంలో హాసిని సుధీర్ కథానాయికగా నటిస్తుండగా.. మురళీశర్మ, కౌసల్య, ప్రకాష్‌రాజ్, రమ్యకృష్ణ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: పీజీ విందా, సంగీతం: గోపీ సుందర్, రచన-దర్శకత్వం: రామ్ భీమన.




Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com